


# రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**కలెక్టర్ హనుమంతరావు**


భువనగిరి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

వరంగల్ ,ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నెల 10వ


నల్లగొండ వార్త


నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 09, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు

# గూడు..గోడు

## ఇందిరమ్మ పథకంపైనే నిరుపేదల ఆశలు



**భువనగిరి, ప్రభాతవార్త :** గుడిసెలేని గ్రామాలుగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం శ్రీకారం చుట్టిన లబ్ధిదారుల ఎంపికలో స్పష్టత కరువైంది. గత దశాబ్ధకాలంగా గ్రామాల్లో నిరుపేదల దరికి ఇండ్ల మంజూరు అవకాశాలు చేరలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 ఆగష్టు 8,9,10 తేదీలలో గృహ లక్ష్మి పథకాన్ని తెరపైకి తీసుకువచ్చి గ్రామాల వారీగా ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించింది. జిల్లాలో సుమారుగా 34,450 ధరఖాస్తులు రాగా వీటిలో 24,291 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారు.

తొలి విడత నియోజకవర్గానికి 3వేల చొప్పున, యాదాద్రి భువనగిరి జిల్లాకు సుమారుగా 8,400ల మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి ఉత్తర్వులు అందజేశారు. 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ సమీకరణాలు మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గృహలక్ష్మి పథకానికి మంగళం పాడింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ పథకం కింద నిధులు మంజూరు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ స్కీమ్‌ల అమలులో భాగంగా 2023, డిశంబర్ 28 నుంచి 2024, జనవరి 06 వరకు ప్రజాపాలన పేరిట గ్రామాల వారీగా ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజాపాలనలో

- -ఇండ్ల స్థలాలు లేని వారే అధికం
- -లబ్ధిదారుల ఎంపికపై తొలగని గందరగోళం



2 లో..




# రెండు విడతల్లో.. స్థానిక ఎన్నికలు

- ఈనెల 15 లోపు షెడ్యూల్ ప్రకటించే అవకాశం
- ఈనెల 11న కలెక్టర్లతో ఎన్నికల కమిషనర్ సమావేశం
- ఈనెల 15న పోలింగ్ కేంద్రాల వివరాల ప్రచురణ
- ఈనెల 10న ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల ఓటర్ల జాబితాల ప్రకటన




2 లో..

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)**

స్థానిక సమరానికి ఇక ముహూర్తం దగ్గర పడుతుంది. సంవత్సర కాలంగా ఎన్నికలు ఎప్పుడు అంటూ ఎదురు చూస్తున్న వివిధ పార్టీల శ్రేణులకు వారం రోజులలోపే ఎన్నికల కమిషన్ తీపి కబురు చెప్పే అవకాశం మెండుగా కనిపిస్తుంది. ఈనెల 15న స్థానిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల కమిషన్ హడావుడి చూస్తుంటే నోటిఫికేషన్ సమయం దగ్గర పడినట్లు స్పష్టం అవుతుంది. ఈనెల 11న కలెక్టర్లతో ఎన్నికల కమిషనర్ సమావేశం నిర్వహించనున్నారు. ఈనెల 10న ఎంపీటీసీ,

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

**రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

భువనగిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

వరంగల్ , ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, సెక్టార్ ఆఫీసర్స్ కు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ



అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటును ఎలా రికార్డు చేయాలో, ఓటు హక్కు వినియోగించుకునేవారి వివరాలు ఎలా నమోదు చేయాలో,



2వ పేజీలో..

# గూడు... గోడు

**(మొదటి పేజీ తరువాయి..)**

వివిధ పథకాల కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 53,54,791 ధరఖాస్తులు రాగా .. అందులో ఇండ్ల మంజూరు కోసం యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,06,530, నల్గొండ జిల్లాలో 4,41,603, సూర్యాపేట జిల్లాలో 3,16,844 మంది లబ్ధిదారులు ఇండ్ల మంజూరు కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. ఏడాది గడిచిపోతున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపై స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతుందని భావించిన ప్రభుత్వం జనవరి 21 నుంచి 24 వరకు గ్రామాల వారీగా గ్రామసభలు నిర్వహించి మరోమారు 4 పథకాల కోసం ధరఖాస్తులు స్వీకరించింది. ఇదిలా ఉండగా ... ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4 పథకాలను అమలులో భాగంగా నిర్వహించిన గ్రామసభల్లో 2,69,295 ధరఖాస్తులు రాగా వాటిలో సూర్యాపేట జిల్లాలో 28,225, నల్గొండ జిల్లాలో 47,471, యాదాద్రి జిల్లాలో 32,316 ధరఖాస్తులు వచ్చినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జనవరి 26న నాలుగు పథకాల అమలులో భాగంగా పైలెట్ గ్రామాలుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 72 గ్రామాలను ఎంపిక చేయగా అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 గ్రామాలను ఎంపిక చేసి ఇందిరమ్మ పథకం కింద 1144 మంది లబ్ధిదారులు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇండ్ల మంజూరు ఉత్తర్వులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రొసీడింగ్‌లు అందజేసి 15 రోజులు గడిచిపోతున్నా నేటికి అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించుకునేందుకు అధికారం నుంచి స్పష్టత కరువు అవ్వడంతో భూములు లేని లబ్ధిదారులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ప్రభుత్వం గుడిసె లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకానికి పచ్చ జెండా ఊపితే క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు తొలుత ఇండ్ల స్థలాలు ఉండి ఇళ్ళు లేని లబ్ధిదారులకే ఇండ్లు మంజూరు ేయడం జరుగుతుందని స్పష్టం చేస్తుండడంతో దశాబ్ధ కాలం నుంచి ఇండ్లు లేని లబ్ధిదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతున్నా క్షేత్రస్థాయిలోని అధికారులు పథకాల అమలుపై స్పష్టమైన విధివిధానాలను లబ్ధిదారులకు వివరించలేకపోతుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర గందరగోళ పరిస్థితులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ గ్రామాల కింద గుర్తించిన గ్రామపంచాయతీల్లో ఇండ్లను మంజూరు చేస్తూ ప్రొసిడింగ్‌లు అందుకున్న లబ్ధిదారులకైనా ఇండ్లను నిర్మించుకునేందుకు సంబంధిత అధికారులు పరిపాలన అనుమతులు ఇవ్వకపోతుండడం పట్ల గృహ నిర్వహణ పథకంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఇండ్లు లేని లబ్ధిదారులందరూ ఇందిరమ్మ ఇండ్ల పథకంపైనే గంపెడాశలు పెట్టుకుని నిరీక్షణలు చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గృహలక్ష్మి పథకం కింద గుడిసె లేని లబ్ధిదారులను గుర్తించి ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్‌లను అందజేయగా అనేకమంది లబ్ధిదారులు గతంలో ఉన్న పూరిళ్ళను, రేకుల ఇండ్లను నేలమట్టం చేసి ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న లబ్ధిదారులు యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేకమంది ఉన్నారు. గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు అయ్యి ఇండ్లు నిర్మించుకున్న నిరుపేద లబ్ధిదారులకు నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకాశం కల్పిస్తారా .. లేదా అనే సందేహాలు గ్రామాల్లో తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాలకులు ఎంతో ఆశయంతో ఇండ్లు నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తున్న క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణాల అడుగులు ముందుకు పడకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# రెండు విడతల్లో స్థానిక ఎన్నికలు

**(మొదటి పేజీ తరువాయి..)**

జడ్పిటిసి స్థానాల ఓటర్ల జాబితాలను ఆయా జిల్లా పరిషత్ మండల పరిషత్తులలో పరిశీలన నిమిత్తం ప్రదర్శించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లు అదే పనిలో ఉన్నారు. అంతేకాకుండా ఈనెల 15న ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల జాబితాలను ప్రచురించాలని ఆదేశించారు. దీంతో అధికారులు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సౌకర్యాలు ఉన్నాయా భవనాల పరిస్థితి ఎలా ఉంది పరిశీలిస్తున్నారు. పోలింగ్కు అనువుగా ఉన్నచోటే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈనెల 10వ తేదీ వరకు రిటర్నింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది నియామకం 12వ తేదీలోగా జిల్లా, మండల స్థాయిలో క్షేత్రస్థాయి సిబ్బంది కి శిక్షణా తరగతులు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈనెల 15 లోపు పోలింగ్ అధికారులు అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లు పనిలో నిమగ్నమయ్యారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయా జిల్లాల స్థాయిలో కలెక్టర్లు ఎన్నికల నిర్వహణ పనుల్లో మునిగితేలుతున్నారు. రిజర్వేషన్లు ప్రకటిస్తే ఇక రాజకీయ పార్టీ శ్రేణుల్లో మరింత వేడి రానుంది. కాగా గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలను ఎంపీటీసీ జెడ్పిటిసి నియోజక వర్గాల వారీగా విభజించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధం అవుతుంది. మొదటి విడతలో మండల పరిషత్, పరిషత్ ఎన్నికలు రెండో విడతలో గ్రామపంచాయతీలో ఎన్నికలు పూర్తిచేసేలా కసరత్తు చేస్తుంది. మార్చి 5 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 21 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు అడ్డంకులు లేకుండా ఉండే విధంగా ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసేందుకు ఎన్నికల సంఘం కార్యాచరణ రూపొందిస్తుంది. 2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించారు. ఈసారి మాత్రం రెండు విడతల్లోనే ఎన్నికలు జరిపించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా 15లోగా పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసి ప్రచురణ చేయాలి. ఈనెల 4,5 తేదీలలో మాస్టర్ ట్రైనర్ల శిక్షణ హైదరాబాదులో పూర్తి చేశారు. మాస్టర్ ట్రైనర్లు ఆయా జిల్లాలలోని ఎన్నికల సిబ్బందికి ఇచ్చే శిక్షణ ఈ నెల 12 లోపు పూర్తి చేయాల్సి ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఈనెల 15 లోపు శిక్షణ పూర్తి చేయించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేసిన పోలింగ్ కేంద్రాలను ప్రచురించిన అనంతరం అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులను స్వీకరించి వెంటనే పరిష్కరించి ఎంపికైన తొలి జాబితాలను ఈనెల 15న ప్రచురించాల్సి ఉంటుంది. కాగా ఎన్నికల గుర్తులపై ఎన్నికల సంఘం నోటిఫికేషన్ శుక్రవారం ప్రకటించింది. ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో పార్టీల గుర్తులపై నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల కమిషన్ స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు ఆదేశాలు ఆయా జిల్లా కలెక్టర్లకు జారీ చేయడంతో ఇక ఎన్నికల హడావుడి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైంది. వివిధ పార్టీల శ్రేణులు ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్నారు. కొంతకాలంగా క్షేత్రస్థాయిలో గ్రౌండ్ ఏర్పాటు చేసుకున్న ఆయా పార్టీల నాయకులు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో కథనరంగంలోకి దూకనున్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు పట్ల హర్షం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పునరావృతం అవుతాయని పలువురు బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బాణా సంచాలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు భిక్షంగౌడ్, రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, మునగాల తిరుపతిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు అశోక్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి,



ముత్యాల భూపాల్‌రెడ్డి, ఆలె నాగరాజు, ఆలె చిరంజీవి, బత్తుల జంగయ్య, పాలకుర్ల జంగయ్య, దాసోజు బిక్షమాచారి, రామనగోని దీపిక శంకర్, పిల్ల బుచ్చియ్య, చినుకని మల్లేశం, నల్ల అంజయ్య, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, కడవేరు పాండు, వనం ధనుంజయ్య, చీకూరి ప్రభాకర్, వెంకటేశం, శివప్రసాద్, కొండపురం దుర్గయ్య, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, మలిగె రవి, బాతరాజు ప్రవీణ్ తదితరులున్నారు.



# ఎన్నికల నిబంధనలు పాటించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

తదితర విధి విధానాలు పిపిటి ద్వారా ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, సెక్టార్ ఆఫీసర్స్ కు అవగాహన కల్పించారు. ఎన్నికల నిబంధనలు పాటిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాలు వద్ద ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని, దానికి అనుగుణంగా ఎనిక్కల సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా లెవల్ మానిటరింగ్ ట్రైనర్స్ కడారి నర్సిరెడ్డి , హరినాథ్ రెడ్డి, పి. ఓ లు, ఏ. పి. ఓ లు, ఎలక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**(మొదటి పేజీ తరువాయి..)**

తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

## ఇక ఏ ఎన్నిక జరిగినా బిజెపిదే విజయం

**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



దేశంలో ఏ ఎన్నిక జరిగినా ఇక బిజెపిదే విజయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో శనివారం బాణా సంచాలు కాల్చి విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బిజెపి సత్తాను చాటి నారాయణపురంలో బిజెపి గెలుపు పునాధులు వేయాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సైతం అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఆసరా చేసుకుని బిజెపిని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చనగోని దేవేందర్, జక్కలి రాజు, భాస్కర నర్సింహా, వంగరి రఘు, దాసోజు వెంకటాచారి, నందగిరి జగత్‌కుమార్, తంగెళ్ల సత్తయ్య, జక్కర్తి భిక్షం, బండమీది కిరణ్, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, గొల్లూరి యాదగిరి, ఆత్కూరి రాములు, సుర్వి వెంకటేశం, ఎలిజాల శ్రీను, నర్రి నర్సింహా, బూస శ్రీనివాస్, గూడూరు మంజునాథ్‌రెడ్డి, గుండె మల్లేశం, చక్రి, నవీన్, శివ, శ్రావణ్, ప్రసాద్ తదితరులున్నారు.

## కిరాణా షాపులో అక్రమం మద్యం పట్టివేత

**చౌటుప్పల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

చౌటుప్పల్ పట్టణంలోని తంగడపల్లి రోడ్డులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఉస్కాగుల నర్సింహా నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర కిరాణా షాపుపై విశ్వసనీయ సమాచారం మేకరు పెట్రోలింగ్ సిబ్బంది శనివారం సాయంత్రం తనిఖీలు చేపట్టారు. షాపులో అక్రమంగా నిల్వ చేసిన ఓసి 180 ఎంల్ బాటిల్స్ 8, ఎంసి క్వార్టర్స్ 2, కెఎఫ్ లైట్ బీర్లు 8, ఓసి 90 ఎంఎల్ బాటిల్స్ 4, ఎంసి 90 ఎంల్ బాటిల్స్ 6 లబించినట్లు సిఐ మన్మదకుమార్ తెలిపారు. షాపు నిర్వాహకుడిపై ఎక్సైజ్‌శాఖ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8:*

హాలియా మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబదేవి సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి శివ వీరబ్రహ్మేంద్రస్వామి 20వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని దేవాలయ అర్చక పురోహితులు గొట్టిముక్కల నర్సిహ్మాచార్యులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం తెల్లారుజమున సుప్రభాత సేవ, గణపతి పూజ, మూల విరాటులకు పంచసూక్త పారాయణంతో పంచామృత అభిషేకం, విష్ణు సహస్రనామ పారాయణం, కళ్యాణమూర్తులకు అభిషేకం, బిందెతీర్థం, ఎదుర్కోలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం హాలియా పురవీధుల్లో కోలాటాలు, డప్పు వాయిద్యాల మధ్య స్వామి వారి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు బ్రహ్మశ్రీ చెన్నోజు మోహనా చారి, కార్పెంటర్ యూనియన్ సంఘం పట్టణ అధ్యక్షులు కాతోజు ఎల్లయ్య చారి, స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు కటకం మురళిచారి, గౌరవ



అధ్యక్షులు మునగాల పురుషోత్తంచారి, ఓరువాల నారాయణచారి, బొడ్డుపల్లి రాంచందర్, కటకం శంబయ్యచారి, దారోజు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి: చేపూరి కొండలచారి, నాగార్జున పరిపూర్ణచారి, నారోజు సత్యాచారి, మేలోజు సత్యనారాయణచారి, మేలోజు శ్రీనివాస్ చారి, అంజయ్య చారి, తౌడోజు యాదగిరిచారి, వెంకన్నచారి, వెంకటాచారి, శివకుమార్ చారి, తారక బ్రహ్మచారి, కృష్ణచారి శ్రీనివాస్ చారి, ఓరువాల లక్ష్మణాచారి, నాగార్జున బ్రహ్మచారి, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాల కి ఆకర్షితం కాకుండా చేయడమే మిషన్ పరివర్తన్

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 08:**



మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమం లో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు తిరుమలగిరి సాగర్ మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ శనివారం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వీరశేఖర్ ప్రారంభించారు ఈ పోట్టిలో మండల పరిధిలోని అన్ని గ్రామాల యువత పాల్గొని విజయవంతం చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఒక్క సారి వీటికి బానిసైతే జీవితంలో కోలుకోవడం చాలా కష్టం అవుతుందని యువతకు వివరించారు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా యువత ని సత్ప్రవర్తనతో మెలిగేలా వారి ద్యాసని క్రీడాల వైపు మల్లించి మార్పు కోసమే మిషన్ పరివాతన్ అన్నారు ఈ పోటిల్లో గెలుపొందిన జట్టులకి ముఖ్య అతిధిగా నాగార్జున సాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే బీసన్న విచ్చేసి బహుమతులు అందించారు మొదటి బహుమతి తిరుమలగిరి రెండవ బహుమతి చిల్కాపురం మూడవ బహుమతి కొంపల్లి గొలుపొందడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ కొనమంచిలి శ్రీనివాస్ ఎం ఆర్ ఓ అనీల్ ఎం పి డి ఓ మళ్ళీశ్వర్ సెక్రటరీ శేఖర్ మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్ రిటైర్డ్ పి ఈ టి నర్సింహా రావు పి డి సత్యనారాయణ గ్రేట్ వే స్కూల్ ప్రిన్సిపాల్ బ్రహ్మ చారి సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు జంగాల ఏడుకొండలు పిట్టల కృష్ణ గాలి సాహెబ్ వల్లపు బ్రహ్మాం ఉపాధ్యాయులు రామ్ వినయ్ కుమార్ లక్ష్మి రామ్ కుమారస్వామి సరోజినీ దేవి గౌసియా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## కెసిఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు

కడారి అంజయ్య యాదవ్ నాగార్జునసాగర్

**ప్రభాతవార్త ఫిబ్రవరి 8నాగార్జునసాగర్** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ఒక ప్రైవేటు కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలోని ప్రజలందరూ కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, గతంలో బిఆర్ఎస్ పార్టీ హయాంలోని నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నందికొండ మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా నిధులు రాలేదని అన్నారు కేసీఆర్ ప్రభుత్వంలో వచ్చిన బడ్జెట్ తోనే ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని తెలిపారు ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు బడ్జెట్ తీసుకువచ్చి నందికొండ మున్సిపాలిటీ పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి చూపాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు



చేయడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రమేష్ జి, జి ఎల్ ఎం రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, పోలేని రామచంద్రం, కాంపల్లి రామస్వామి, పల్లవోలు శీను, చంద్రమోళి, కందగట్ల వీరయ్య, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలలోనే విద్యను అభ్యసించాలి



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8:** పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యా సంస్థలలోనే విద్యను అభ్యసించాలని దీనివల్ల మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు తెలిపారు. శనివారం అనుముల మండలం చింతగూడెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవడం వల్ల తల్లిదండ్రులకు ఎటువంటి ఆర్థిక సమస్యలు ఉండవని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులు ఇంజనీరింగ్ పూర్తి చేయడానికి అయ్యే ఖర్చులు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరే విధంగా ఉపాధ్యాయులు తమవంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు నీరుడు సంజీవరెడ్డి, లింగమూర్తి, ఆదిరెడ్డి, బాలరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో బిజెపి నాయకుల సంబరాలు

*అనంతగిరి ఫిబ్రవరి 08 ప్రభాత వార్త:*

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయంసాధించడం పట్లఅనంతగిరి చౌరస్తా సెంటర్లో బిజెపి మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని దేశ ప్రధాని స్వాగతిస్తున్నారని అన్నారు. పేద మధ్యతరగతి వర్గాల సంక్షేమమే బిజెపి లక్ష్యయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏలేటి వెంకటేశ్వర రెడ్డి, కొత్తూరు రంగాచారి, వెంకట్ రెడ్డి, రఘు, సిద్దయ్య, రామారావు ,వెంకట నరసయ్య, సైదులు బూత్ అధ్యక్షులు సాయిరాం, చంటి పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## నందికొండ మున్సిపాలిటీ లో ఉరి వేసుకుని యువకుడి మృతి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 8*



నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ నాలుగవ వార్డు ఇంటి నెంబర్ ఈ /428 కు చెందిన బండ్ల సందీప్ కుమార్ తండ్రి పేరు రంగయ్య అనే యువకుడు శుక్రవారం అర్ధరాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని చనిపోయాడని మృతిని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, వివరాలు తెలియాల్సి ఉందని నాగార్జునసాగర్ టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

*గరిడేపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయ పడ్డాడు. చిలుకూరు గ్రామానికి చెందిన మాదాసు జనార్ధన్ మోటార్ సైకిల్ పై గరిడేపల్లి వైపుకు వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు రాయని గూడెం గ్రామంలో డివైడర్ ను ఢీకొని కింద పడటంతో జనార్ధనకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయ పడిన జనార్దన్ ను 108 ద్వారా హుజూర్నగర్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడినుంచి సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన మాదాసు జనార్ధన్ చిలుకూరు మండలంలో టైల్స్ మేస్త్రిగా పనిచేస్తున్నాడు.

## వర్గీకరణ కేటాయింపుల్లో మాదిగలకు అన్యాయం

...కోడిదుటి లక్ష్మణ్



**చింతపల్లి,8ఫ్రిబ్రవరి,ప్రభాతవార్త:** ఏబిసిడి వర్గీకరణ కేటాయింపుల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మార్పిఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు కోడిదుటి లక్ష్మణ్ మాదిగ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ విషయంలో మాదిగలకు చాలా అన్యాయం జరిగిదని ,32 లక్షల మంది ఉన్న మాలలకు 5శాతం ఎలా ఇస్తారన్నారు. మందకృష్ణ మాదిఆగ 11శాతం రావలిన దాన్ని 9 శాతానికి చేర్చడం సరికాదన్నారు.ఏబిసిడి వర్గీకరణకు 40 ఏండ్లనుంచి అలుపెరగని పోరాటంవ చేశామని, 11 శాతం వాటా వచ్చేంతవరకు ఎంతవరకైనా సిద్ధమేనన్నారు.

## ఢిల్లీలో భాజప గెలుపు ... పార్టీ శ్రేణుల సంబరాలు

**చింతపల్లి,8ఫ్రిబ్రవరి,ప్రభాతవార్త:** ఢిల్లీ ఎన్నికల్లో భాజపా మెజార్టీ స్థానాలు సాధించడంతో చింతపల్లి పట్టణంలో పార్టీ మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో శనివారం భాజపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టపాసుల కాల్చి ,మిఠాయిలు పంపిణి చేశాంరు. ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ అవినీతి ప్రభుత్వానికి ఢిల్లి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు.దేశ రాజధాని ప్రజలు ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంపై మరోసారి విశ్వాసాన్ని వ్యక్తం చేశారన్నారు.ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదని, భాజపాకు ఏ పార్టీకూడా సాటిరాదని వివరించారు. ఈ కార్యక్రమంలో దావ శ్రీనివాస్,శివర్ల రమేష్,కుకడపు రామకృష్ణ,మోర వెంకటరమణ,గుర్రం వెంకటరమణ,జహంగీర్,వెన్నం శేఖర్,గొడుగు శీను, బొడ్డు మహేష్,గజ్జ అభినవ్,మాసని సైదులు,నాళ్ల శివరకుమార్,వనం శేషు,తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

**కోదాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**

కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ ఫిబ్రవరి 10న హైదరాబాదులో జరిగే మహాధర్నాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు . శనివారం పట్టణంలోని సుందరయ్య భవన్లో జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 2025 26 బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైందని కేవలం కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్ గా ఉందని వారు విమర్శించారు ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నాలో వేలాదిమంది ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు ఈ బడ్జెట్ కోటీశ్వరులు శతకోటీశ్వర్లుగా అభివృద్ధి చేసేందుకు,ఉపయోగపడుతుందని ఈ బడ్జెట్ వలన ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీసం నిధులు కేటాయించలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందని వారన్నారు ఉపాధి హామీ చట్టాన్ని



నిర్వీర్యం చేసేందుకు ఆ చట్టానికి నిధులు కోత విధించింది అన్నారు. గ్రామీణ. పట్టణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని వారు విమ ర్శించారు ఫిబ్రవరి 10న జరిగే ధర్నాలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు సిపిఎం పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు మహిళా సంఘం నాయకురాలు కుక్కదపు నళిని పట్టణ కమిటీ సభ్యులు దాసరి శీను గొర్రె ముచ్చు మరియన్న రైతు సంఘం నాయకులు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# ఘర్షణలకు, దాడులకు పాల్పడితే కఠిన చర్యలు ఎస్సై ప్రవీణ్ కుమార్

**మునగాల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

మండలంలో ఎలాంటి గొడవలు ఘర్షణలకు దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు, శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 4న అర్ధరాత్రి సుమారు 11 గంటల సమయంలో మండల పరిధిలోనికలకోవ గ్రామంలో రెండు వర్గాల మధ్య కొట్లాట జరిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న కేసు విషయంలో ఒక వర్గం అయినటువంటి కాసాని వెంకన్న, కాసాని ముత్తయ్య, కాసాని బలరాంలను మరొక వర్గం అయిన పనస విజయ్ కుమార్, మునగాలేటి చంద్రశేఖర్, చిర్రా ప్రదీప్, దొడ్డరపు వెంకటేష్ లు పైవారిని చంపాలనే ఉద్దేశంతో గ్రామంలోని స్కూలు దగ్గర కాపు కాసి వెంకటాద్రి ఇంటి నుంచి బయటికి వస్తున్న ముగ్గురు అన్నదమ్ములపై కర్రలతో విచక్షణారహితంగా దాడి చేసి చంపే ప్రయత్నం చేసినారని కాసాని బలరాం భార్య రేణుక స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, అట్టిఫిర్యాదు మేరకు నలుగురిపై అటెమ్ట్ టు మర్డర్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.అట్టి కేసులో కోదాడ అడిషనల్ జే. ఎఫ్. సి.ఎం మేజిస్ట్రేట్ శనివారం పై నలుగురికి జ్యుడీషియల్ రిమాండ్ విధించగా హుజూర్నగర్ సబ్ జైలుకు పంపించడం జరిగిందని తెలిపారు. మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు .

# సేవాలాల్ జయంతిని సాధారణ సెలవుదినంగా ప్రకటించాలి

**గిరిజన నాయకులు ధారవత్ సైదులు బొజ్జగూడెం తండా**

**అనంతగిరి ఫిబ్రవరి 08 ప్రభాత వార్త:** ఫిబ్రవరి 15న గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతిని సాధారణ సెలవుదినంగా ప్రకటించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ధారవత్ సైదులు ఓ ప్రకటన కోరారు.ఈ మేరకు దేశంలో 15 కోట్ల మంది,రాష్ట్రంలో 40 లక్షలమంది లంబాడీలున్నారన్నారు.ప్రభుత్వం సేవాలాల్ జయంతికి ఐచ్ఛిక సెలవుదినం ఇచ్చిందని,అయితే దీనిని ప్రత్యేక సెలవుగా మార్చాలన్నారు.శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి భారతదేశ వ్యాప్తంగా తిరిగి యావత్ బంజారాలకు ఆదర్శ పురుషుడయ్యారు.ఆంగ్లేయుల పై యుధం




చేయడం ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్రధర్మాన్ని రక్షించడం వంటి బోధనలు చేశారు.ఇంతటి ఘన చరిత్ర కలిగిన సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకొని జాతి చరిత్రను భారతదేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపిం చేందుకు సెలవు దినంగా ప్రకటించాలని గిరిజనుల తరపున ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యా లయాల్లో ఘనంగా నిర్వహించడం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించలాన్నారు.సేవాలాల్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు.

# బిజెపి విజయోత్సవం



**నడిగూడెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి మోగించిన సందర్భంగా స్థానికంగా శనివారం నడిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు బండారు వీరబాబు ఆధ్వర్యంలో పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు, పార్టీ కార్యాలయం వద్ద బాణసంచా పేల్చి,మిఠాయిలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి సమర్ధ వంతమైన పాలనకు ప్రజలు నమ్మి గెలిపించారని అన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థ ఎన్నికలలో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం అని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభంజనం వీస్తుందన్నారు ఈ కార్యక్రమం లో యువ నాయకులు రౌతు కళ్యాణ్, సీనియర్ నాయకులు రోడ్ల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు బిక్షం రెడ్డి, బూత్ అధ్యక్షులు బిక్షపతి, చల్ల వెంకటేశ్వర రావు, గోపిరెడ్డి, బండారు రవి, రాముడు,మహేష్, గోపాలకృష్ణ, రవి, లక్ష్మీకాంత్ గౌడ్, గంధం గురుస్వామి, పోలబోయిన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుల సంతాపం

**నడిగూడెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన డివైఎఫ్ఐ నాయకులు షేక్ సైదా హుస్సేన్ మృతి చెందడం పట్ల మండల సిపిఎం నాయకులు శనివారం సంతాపం ప్రకటించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకి తీరని



లోటున్నారు. డివైఎఫ్ఐ లో క్రియాశీలకంగా పనిచేస్తూ యువతీ యువకుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు ఏనుగుల వీరాంజనేయులు పసుపులేటి వెంకటేశ్వర్లు నాగమణి నాగుల్ మీరా తదితరులు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు.

# లెక్చరర్ల ముందస్తు ప్రచారం

**నడిగూడెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 202526 విద్యా సంవత్సరంలో విద్యార్థులను చేర్పించే నిమిత్తం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు గత వారం రోజులుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను కలిసి కరపత్రాలను అందజేస్తున్నారు. కరపత్రాల్లో నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలు చేస్తున్న కోర్సులు సాధించిన ఫలితాలు వృత్తి విద్యా కోర్సులు తదితర అంశాలను ప్రచురించి విద్యార్థులను కలిసి అందజేసి వచ్చే విద్యా సంవత్సరం నడిగూడెం జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరాలని కోరుతున్నారు. మండలంలో 13 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థులు, ఉపాధ్యాయులను కలిసి కరపత్రాలతో ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతుండడంతో ముందస్తుగా ప్రచారం చేపట్టారు. ఇంటర్ బోర్డు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు లెక్చరర్లు ప్రచారం చేస్తున్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గితే కళాశాల ఉనికి కి ప్రమాదము జరిగే అవకాశం ఉండటంతో సంఖ్యను పెంచేందుకు గాను ముందస్తు ప్రచారం చేపట్టారు.

# తాడువాయి లో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**మునగాల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** మండల పరిధిలోని తాడువాయి లో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేద మంత్ర పండితో చరణ మధ్య శ్రీ గురప్ప స్వామి లింగమంతుల స్వామి పరివాహక దేవత కీర్త ధ్వజ ప్రతిష్టాపన సందర్భంగా శ్రీ కామేశ్వర సమేత గురప్ప స్వామి, అంకుమాచమ్మ మాణిక్యమ్మ, లింగమంతుల స్వామి, ఎల మంచమ్మ , గంగమ్మ, గణపతి సుబ్రహ్మణ్య జంట నాగులు, పోతురాజు, ధ్వజ, నంది , ఉత్తమ ఆంజనేయ, విగ్రహ ప్రతిష్టాపన చేశారు. హోమం కుంభ దర్శనం పూజా కార్యక్రమాలు చేపట్టారు. గత మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణాన్ని నెలకొంది. గ్రామస్తులు మాలధారణ ధరించి ఈ పూజా కార్యక్రమాలు చేపట్టారు. నూతనంగా ఏర్పాటు గురప్ప దేవాలయ ప్రాంగణంలో విగ్రహ ప్రతిష్టాపనతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. గ్రామానికి వచ్చిన బంధుమిత్రులతో ఒక్కసారిగా తాడువాయి గ్రామ కితకితలు ఆడింది. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాట్లు చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారణాసి సత్యనారాయణ శర్మ వారణాసి రాజేంద్రప్రసాద్ వెంకటరమణ శర్మ సత్యనారాయణ శర్మ కిషోర్ శర్మ గ్రామస్తులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిశెట్టి.బుచ్చి పాపయ్య వేనేపల్లి వీరబాబు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లపాటి . శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి కోల.ఉపేందర్ రావు మాజీ సర్పంచ్ లోడింగ్ సంజీవ్ గురప్ప దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

**నడిగూడెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** గ్రామాల్లో వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు ఈ నెల ఒకటి నుంచి గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈనెల 10 తో స్పెషల్ డ్రైవ్ ముగియనుంది. గ్రామంలో మంచినీటి బోర్లు పని చేయడం లేదు మంచినీటి ట్యాంకుల పరిస్థితి మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా అవుతుందా తదితర వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, మిషన్ భగీరథ అధికారు లు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. వేసవిలో ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకొని అందుకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో భూగర్భ నీటిమట్టం అడుగంటే ప్రమాదం ఉంది. ఇప్పటికే బావుల్లో బోర్లలో చెరువుల్లో కొంతమేరకు నీటిమట్టం తగ్గుతుంది. దీంతో అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మండలంలోని అన్ని గ్రామాలను పర్యటిస్తూ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

**కోదాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నవోదయ విద్యాలయల్లో 9, 11 తరగతుల మిగులు సీట్ల ఖాళీల భర్తీకై ప్రవేశ పరీక్షను శనివారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, రీళీళీతీలీ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి పాఠశాలల్లో ప్రశాంతంగా నిర్వహించినట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 240 మందికి గాను 181 మంది విద్యార్థులు,రీళీళీతీలీ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 240 మందికి గాను 182 మంది విద్యార్థులు సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డిలో 274 మందికి గాను 216 మంది మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుఅయ్యారని తెలిపారు.

# మునగాల లో హనుమాన్ శోభాయాత్ర

**మునగాల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** స్థానిక రామలింగేశ్వర ఆలయంలో 65 వార్షికోత్సవ సందర్భంగా పూజా కార్యక్రమం లో భాగంగా గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల గుండా స్వామి వారిని తిప్పుతూ గడపగడప పూజా కార్యక్రమాలు అందుకోవడం జరిగింది. హనుమాన్ భక్త సమాజం, మహిళా భక్త సమాజం ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శుల తూముల వీరస్వామి గంధం అంజయ్య కోశాధికారి మరువాడ ఆంజనేయ శర్మ, వేట సైదారావు, బోనాల వెంకటప్పయ్య, తాటికొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

*బీబీనగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

:భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రి వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించి పిఆర్ జి ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూజలు, పండ్లు పంపిణీమండలం లోని మహాదేవ్ పూర్ వేణుగోపాలస్వామి ఆలయంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు బద్దం వాసుదేవ్ రెడ్డి, మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేరు పై ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,



పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, కాసులు ఆంజనేయులు గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, సందిగారి బసవయ్య, ఎండి అక్బర్, దస్తగిరి, బెండె ప్రవీణ్, మంగ లింగేష్, రవి, నెల్లుట్ల శ్రీశైలం, పంజాల శ్రీనివాస్, కాసులు రఘునందన్ గౌడ్, ఎండి మెహిన్, దూడల మధు, ఆల్వ రామకృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ శివ కుమార్, అరిగె శ్రీధర్, ఉప్పలంచి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణకు కార్యాచరణ రూపొందించాలి

*రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి*






భువనగిరి ,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : రబీ 202425( యాసంగి ) ధాన్యం సేకరణకు సంబంధించి సంబంధిత అధికారుల సన్నాహక సమావేశం రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి గారి అధ్యక్షతన కొనసాగింది. శనివారం తన ఛాంబర్ లో ధాన్యము సేకరణలో ప్రాతినిధ్యం వహిస్తున్న సంబంధిత విభాగాల అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా సహకార అధికారి ,జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా రవాణా అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న యాసంగి సీజన్లో ధాన్యం దిగుబడి ఎక్కువగా ఉన్నందున దానికి సంబంధించిన ఏర్పాట్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. జిల్లాలో సుమారు 2,75,000 ఎకరాల వరిపంట సాగు చేసినందున సుమారుగా 7.00 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని, కొనుగోలు కేంద్రాలకు 4,50,000 టన్నుల ధాన్యం రానున్నదని అంచనా వేశారు. అనంతరం జిల్లా రైస్ మిల్లర్ల తో సేకరణ సంబంధించిన సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా మిల్లర్లు తమ వద్ద ఉన్న ప్రభుత్వ ధాన్యమునకు సంబంధించిన సీయంఆర్ బియ్యాన్ని వేగవంతం చేయాల్సిన ఆవశ్యకత తెలియజేశారు. తద్వారా మిల్లర్ల వద్ద ఖాళీ స్థలం ఏర్పడుతుందని ,రానున్న సీజన్ల ధాన్యం సేకరణ ప్రక్రియ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్క మిల్లరు తమకు రానున్న ధాన్యం కొరకు తగినంత గోదాము స్థలాలను గుర్తించి అద్దెకు తీసుకోవాల్సి ఉంటుందని కోరారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య పూర్తి సమన్వయంతో కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగి రెడ్డి, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి సందర్భంగా రాజపేటలో నగర సంకీర్త మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం

*రాజాపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

మర్కుక్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాముల చలివేదంలో వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు భక్త బృందం శనివారం వేకువజామున నగర సంకీర్తన నిర్వహించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం, సంగమేశ్వర ఆలయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం( మఠం), పుట్ట హనుమాన్, హనుమాన్ దేవాలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంల దర్శనం చేసుకుంటూ నగర సంకీర్తన "హరే రామ నామ జప యజ్ఞం"తో కొనసాగింది. అనంతరం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ బావానంద అష్టకం సామూహికంగా పఠించారు. ఆలయంలో కొలువైన దేవత మూర్తులకు పూలమాలల అలంకరణ ప్రత్యేక పూజలు జరిగాయి. తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నంగనూరు రాజు, నాల్ల శేఖర్, బిర్రు శ్రీనివాసులు, ఎక్కలదేవి రాజు, ఉప్పల రమేష్ తదితరులున్నారు. మండలంలోని రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి గ్రామాలలో కూడా నగర సంకీర్తన జరిగింది



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*తుర్కపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శని వారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ హోదాల్లో ఒక్కరోజు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మంజూష రాణి మాట్లాడుతూ విద్యార్థులందరికీ అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి హోదాలను పొందాలని ఆశీర్వదించారు. ప్రధానోపాధ్యాయులుగా సలోని, డిఈఓగా ప్రవీణ్, ఎంఈఓ గా సంతోష ,కలెక్టర్గా మహేష్, ఎమ్మెల్యేగా ప్రవీణ్, ఆర్జెడిగా జ్యోతి, ఎంపీగా సందీప్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయప్రద, సుభాషిని, కవిత, మహేష్, శ్రీనివాసులు, మీనాక్షి ,ఎల్ల స్వామి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## దైవచింతనతో మానసిక ప్రశాంతత

*.... ఆలేరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు మాజీ వార్డు మెంబెర్ జింకల రామకృష్ణ అన్నారు. శనివారం పట్టణం శ్రీ లక్ష్మి గోదా రంగనాయక స్వామి ట్రస్టులో శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు దంపతులకు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త



## ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :*



ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబండ వర్గాల సంక్షేమ అభివృద్దే లక్ష్యంగా భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న అనిల్ కుమార్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ కమిటీ చైర్మన్ పులిగిల్ల బాలయ్య, మండల మైనార్టీ నాయకులు మహమ్మద్ షానూర్, మచ్చ నరసింహ, తంగళ్ళపల్లి శ్రీనివాస్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

*జేబీబీనగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:*



మండలంలోని చిన్న రావులపల్లి గ్రామానికి చెందిన సీనియర్ రేషన్ డీలర్ బద్దం అంజిరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై మరణించడంతో శనివారం జరిగిన దశదిన కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ జిల్లా అధ్యక్షులు ఎలుగల రాజయ్య, కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి పాల్గొన్ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రేషన్ డీలర్ల సంఘం నుంచి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గోనుకొండ సంజీవరావు, మండల కోశాధికారి కే అనురాధ, డీలర్లు తాళ్ల ఉమారాణి, ఏం బాలమణి, బాలు నాయక్, లక్ష్మీబాలన్ తదితరులు పాల్గొన్నారు.

## వీధులు శుభ్రం చేసి సాగునీటి కోసం జేపసీ నిరసన

*రాజాపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

జపేట గ్రామంలో రైతు జేపీసీ తరపున రోడ్లు ఊడ్చి రైతులందరూ శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జేపీసీ గౌరవాధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి ,బెడిదే కృష్ణ , చిగుళ్ల బీరయ్య, కుమ్మరి పుల్లయ్య, కుమ్మరి లక్ష్మణ్, చదిపేట పట్టణ బిఆర్ ఎస్ అధ్యక్షులు బెడిదే వీరేశం, మెండు భగవాన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శంకర్, రైతు జేపీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగునీరు కోసం నినాదాలు చేశారు



# ఓటమి గెలుపుకు నాంది

...నాంపల్లి సిఐ ఏ.నవీన్‌కుమార్



**మర్రిగూడ,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:** గెలుపును బానిసగా చేసుకోవాలంటే ఓటమి గెలుపుకు నాంది కావాలని నాంపల్లి సిఐ ఏ.నవీన్ కుమార్ అన్నారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో గత రెండు రోజులుగా నిర్వ హిస్తున్న మిషన్ పరివర్తన్ ఉత్తేజం కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీలలో గెలుపొందిన యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.మానసిక ఉల్లాసానికి ,శారీరక ధారుఢ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు నిర్వహించిన కబడ్డీ క్రీడలకు సహకరించిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.ఖుదాబక్షుపల్లి గ్రామం మొదటి బహుమతి రూ.5వేల నగదు,మెమొంటోను,అదేవిదంగా ఏరుగండ్లపల్లి ద్వితీయ



బహుమతి రూ.2500 నగదు,మెమొంటో,తృతీయ బహుమతి ఖుదా బక్షుపల్లి రెండవ టీంకు రూ.1500నగదు,మెమొంటోను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భావిభారత యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు,ముఖ్యంగా క్రీడలు ఏకాగ్రత,విధి నిర్వహణలు ఎంతో అవసరమన్నారు.అనంతరం సిఐని స్థానిక పాఠశాల సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు.క్రీడల్లో పాల్గొన్న ఉపాధ్యా యులకు ,అదేవిదంగా పోలీసులు,స్వచ్ఛంధ కార్యకర్తలకు సిఐ,ఎస్ఐ చేతులమీదుగా పరస్పరం శాలువాలతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి,హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు కె.శ్రీనివాస్,సీనియర్ ఉపాధ్యాయులు గీత,వేదవతి, మాల్ పీపుల్స్ హాస్పిటల్ ఎండి వినోద్,గెలుపొందిన క్రీడాకారులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చండూరు మండలంలో బిజెపి శ్రేణుల విజయోత్సవ సంబరాలు

**చండూరు,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 27 సంవత్సరాల తరువాత గెలిచిన సందర్భంగా చండూరు మండల కేంద్రంలో బిజెపి మండలఅధ్యక్షులు ముది గొండ ఆంజనేయులు,పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.తదనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ అవినీతిలో కూరుకుపోయిన అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ,దేశమంతటా బిజెపి గాలి వీస్తోందన్నారు.నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంటుందని గ్రహించిన ఢిల్లీ ప్రజలు బిజెపిని గెలిపించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపిదే గెలుపని,రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి



లింగస్వామి,ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు,రావిరాల శ్రీను,తడకమల్ల శ్రీధర్,ఇరిగి ఆంజనేయులు, సోమ శంకర్,మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి,సీనియర్ నాయకులు చెనగాని శేఖర్, భూతరాజు స్వామి,మన్నెం ప్రవీణ్,పులిజాల రవీందర్,యువమోర్చా పట్టణ అధ్యక్షులు దోటి శివయాదవ్,యువ మోర్చా జిల్లా నాయకులు వేముల పవన్; బూత్ అధ్యక్షులు నలపరాజు సత్తయ్య,చిట్టిప్రోలు వెంకటేశం, చెరిపల్లి కృష్ణ, ఆవుల అశోక్‌యాదవ్,గన్నవరం నాగరాజు,నాయకులు దోటి నవీన్, కడారి నర్సింహ,నవీన్‌యాదవ్,శ్రీకాంత్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం

...కోడి శ్రీనివాసులు



**చండూరు,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:** విద్యార్థులకు స్వయం అనుభవంకోసమే స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించినట్లు చండూరు మున్సిపాలిటీలో గల గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ ,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు అన్నారు.శనివారం గాంధీజీ విద్యాసంస్థల్లో నిర్వహించిన స్వపరి పాలన దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా,ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా,ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకున్నారన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడంతోపాటు కలెక్టర్,డిఈవో, ఎంఈవోలుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది.పాఠశాల ఆవరణలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ స్వపరిపాలన దినోత్సవంలో సిఎంగా మణిదీప్, ఉప ముఖ్యమంత్రిగా గణేష్,విద్యాశాఖ మంత్రిగా అలకనంద, మంత్రులుగా జ్ఞానేశ్వర్, ఓంప్రకాష్,శివప్రియ,అక్షిత,దివ్య,ప్రతిపక్ష నాయకు లుగా వంశి, ప్రదీప్,అజయ్,ఎమ్మెల్యేలుగా హరీష్,శివాని, దీపిక, కలెక్టర్‌గా సహశ్రీ,జాయింట్ కలెక్టర్‌గా శివాని,ఆర్డీవోగా కావ్య,మున్సిపల్ చైర్మన్‌గా అమూల్య, డిఈవోగా భార్గవి,కరస్పాండెంట్‌గా శృతి,హెచ్‌ఎంగా పూజ, వైష్ణవి, డైరెక్టర్లుగా రేణుక ,హన్సిక,దీక్షిత,తమతమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి,పులిపాటి రాధిక,కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చలో ఇందిరాపార్కు ధర్నాను విజయవంతం చేయండి

...కంబాలపల్లి ఆనంద్

**చింతపల్లి,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

కేంద్రబడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఈ నెల 10న ఇందిరాపార్కు వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. శనివారం మాల్ పట్టణ కేంద్రంలో ఆయన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రబడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైద్రాబాద్ ఇందిరాపార్కు వద్ద సిఐటియు ,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు.ఈ ధర్నాలో మున్సిపల్ కార్మికులు, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు,అంగన్వాడీలు,గ్రామ పంచాయతీ కార్మికులు, వ్యవసాయ కార్మికులు,రైతులు పాల్గొనాలన్నారు.బడ్జెట్‌లో తెలంగాణకు బిజెపి తీవ్ర ద్రోహం చేసిందన్నారు.రైతుల సమస్యలపైన కనీస మద్దతు ధరపైన ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా ,రైతులకు కనీస మద్దతు ధర మర్చిపోయారన్నారు.ప్రధాని ఇది పేదల బడ్జెట్ అని చెప్పడం ఎంత మోసపూరిత కుట్రనో అర్థమవుతుందన్నారు.ఈ బడ్జెట్ బిజెపి రాజ కీయ ప్రయోజనంకోసం పెట్టిన బడ్జెట్ అని విమర్శించారు.ఈ బడ్జెట్‌ను వ్యతిరేకించాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వుడుగుడ్ల రాములు,మాల్‌శాఖ కార్యదర్శి శిరీసవాడ శ్రీను,ఎస్ఎఫ్ఐ నాయకులు మాడగోని గని,గిరి,జలాలు పాల్గొన్నారు.






# ఢిల్లీ బిజెపి విజయంతో మర్రిగూడ మండల కేంద్రంలో సంబరాలు

**మర్రిగూడ,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



ఢిల్లీలో బిజెపి విజయం సాధించడంతో మర్రిగూడ మండల కేంద్రంలో బిజెపి శాఖ ఆధ్వర్యంలో శనివారం బాణసంచా సేల్చి స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి మర్రిగూడ మండల అధ్యక్షులు పాత్లావత్ రాజేందర్ మాట్లాడుతూ 26 సంవత్సరాల తరువాత ఢిల్లీలో అత్యంత ఘన విజయం సాధించామని,ఈ విజయం వేలమంది కార్యకర్తల చమటచుక్కల ఫలితమన్నాని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి,జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్,మండల నాయకులు యాస అశోక్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి,పందుల రాములుగౌడ్,శ్రీనివాస్‌రావు,గ్యార యాదగిరి,పగడాల నగేష్,వెంకటేష్,రమేష్,జిల్లా కిషోర్,పంగ యాదయ్య, బూత్ అధ్యక్షులు ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతాలకు అతీతంగా సలార్ జంగ్‌బాబా ఖాద్రి ఉత్సవాలు

**మర్రిగూడ,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మతాలకు అతీతంగా హజరత్ సయ్యద్ సలీం సలార్ జంగ్‌బాబా ఖాద్రి ఉర్సు దినదిన ప్రవర్ధమానం చెందుతుందని కెవిఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి ,మర్రిగూడ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కోడాల అల్వాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన కొండూరు గ్రామంలో నిర్వహించిన హజరత్ సయ్యద్ ఉర్సు కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. గత 6 సంవత్సరాలుగా ఈ దర్గా ఉర్సు కార్యక్రమాల్లో అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానం చేసి,దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో కొడాలి వెంకట్‌రెడ్డి,అల్వాల్‌రెడ్డి, రాజపేట తండా మాజి సర్పంచ్ బిచ్చు నాయక్,వడ్డేమాన్ సైదులు,సలీం,సాలార్,ఖదీర్,వెంకటంపేట బాలయ్య, సత్తిరెడ్డి,జాల వెంకటయ్య,కుల్కులపల్లి జంగయ్య, బండి జాంగిర్, జానీ, అశోక్, శ్రీకాంత్,నదీమ్,తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి గెలుపుతో ఆనందం వ్యక్తం

..గండు శ్రీకాంత్



**చండూరు,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 27 సంవత్సరాల తరువాత గెలుపొందడంతో చండూరు మున్సిపాలిటి ఓబిసి అధ్యక్షులు గండు శ్రీకాంత్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిలో కూరుకుపోయిన అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ,దేశమంతటా బిజెపి గాలి వీస్తోందన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంటుందని గ్రహించిన ఢిల్లీ ప్రజలు బిజెపిని గెలిపించారని అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వేముల పుష్పకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :*



తెలంగాణ సాంస్కృతిక కళాకారిణి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప పుట్టినరోజు సందర్భంగా చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం ఆధ్వర్యంలో చిట్యాల మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం నకిరేకల్ లోని ఆమె నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పక్క భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎంపీపీ బట్టు అరుణ అయిలేష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగస్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎద్దులపురి కృష్ణ నాయకులు ఏనుగు సత్తిరెడ్డి, ఆవుల సుందర్, చల్ల రాజు, సాగర్ల నాగరాజు ఉన్నారు.

## ఢిల్లీలో బీజేపీ గెలుపు... పార్టీ శ్రేణుల సంబరాలు

*చిట్యాల, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :*



దేశ రాజధాని ఢిల్లీలో వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బీజేపీ సంపూర్ణ మెజారిటీ సాధించి జెండాను ఎగురవేసినందుకు శనివారం చిట్యాల మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ కూడలిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఢిల్లీ ప్రజలూ బీజేపీకి పట్టం కట్టారని, అవినీతి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పారన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చికిలంమెట్ల అశోక్, పల్లె వెంకన్న గౌడ్, భానుక ఉదయ్, దేవరపల్లి సురేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, అక్కనపల్లి సైదులు, కన్నబోయిన మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన నాయకులు



**చిట్యాల, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** తెలంగాణ శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) ప్రొఫెసర్ కోదండరాం హైదరాబాద్ కు వెళ్తూ మార్గమధ్యలో చిట్యాల మండల కేంద్రంలోని ఓ హోటల్లో శనివారం కాసేపు ఆగారు. ఈసందర్భంగా పలువురు అఖిలపక్ష నాయకులు పోలేపల్లి సత్యనారాయణ, బొడ్డు శంకర్ బోడ శ్రీనివాస్, గ్యార మారయ్య, బోలుగూరి లింగయ్యలు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీకి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా స్వామి వారి దోపోత్సవం....అశ్వవాహన సేవ

### మహాపూర్ణాహుతి ...చరమాంకానికి చేరుతున్న బ్రహ్మోత్సవాలు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త** తెలంగాణ శ్రీశైలంగా ప్రసిద్ధిగాంచిన జిల్లాకే తలమానికమైన శైవక్షేత్రంగా విరాజిల్లుతూ భక్తులను అనుగ్రహిస్తున్న



చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శనివారం తెల్లవారుఝామున దోపోత్సవము , అశ్వవాహన సేవలను శైవాగమ శాస్త్ర ప్రకారం ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకులు మృగయాత్రావినోద ప్రవచనముచే భక్తులను ఆధ్యాత్మికలోకంలో విహరింపజేశారు. పార్వతీ పరమేశ్వరులు తమ కళ్యాణ ఉత్సవం అనంతరం భూలోక యాత్రకు బయలుదేరి వనంలో విహరిస్తుండగా చోరులు స్వామి అమ్మవార్ల వస్తువులను దొంగిలించగా అది గమనించిన శివగణాలు చోరులను వెదికి పరమేశ్వరుని ఎదుట ప్రవేశపెట్టగా తాను ఉన్న వారి దగ్గర కొల్లగొట్టి లేని వారికి పంచుతూ ఉంటానని పరమేశ్వరునికి వివరించగా ఇక మీదట ఇలా చేయకుండా ఉండాలని, దొంగతనం మాని వేయాలని హితబోధ చేశారు. అంతట చోరులు తమ ఈ కథను స్వామి వారి బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు తెలిసేలా దీవించాలని వరం కోరాడని అర్చకులు ప్రవచించారు. కథకు అనుసారంగా భక్తులు చోరుల వేశధారణలో మొత్తం వృత్తాంతాన్ని కళ్ళకు కట్టినట్టుగా చూపించారు. అనంతరం స్వామి అమ్మవార్లను అశ్వవాహనంపై ఆలయ ప్రాంగణంలో ఊరేంగించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఆదివారం చెర్వుగట్టు, యల్లారెడ్డిగూడెం గ్రామాలలో గజవానసేవ తో స్వామి అమ్మవార్ల ఘనమైన ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమాలలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, అర్చకులు శ్రీకాంత్ , సతీష్, రాంబాబు, సురేష్, జగదీశ్ శర్మ, బృందం, ఆలయ ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వంశీ, మహేందర్ రెడ్డి, నరేష్, ధోని, రాంబాబు, భరత్ తదితర భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### స్వామి వారికి నిర్వహించిన విశేష పూజలు....

బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం తెల్లవారుఝామున అశ్వవాహన సేవ, శ్రీ స్వామి వారికి అష్టోత్తర శత కలశములచే అభిషేకం, సూర్యనమస్కారాలు, దీక్షా హోమములు, బలిహరణ, జయాది హక్షమము, మహాపూర్ణాహుతి, త్రతిశూల స్నానం, వసంతోత్సవం, మహానివేదన, నిరాజన మంత్రపుష్పము, సుహాసినీ పూజ, క్షేత్రపాలక శ్రీ కాలభైరవ స్వామి వారికి విశేష అభిషేకములు నిర్వహించారు. సాయంత్రం త్రిశూలస్నానం, వసంతోత్సవం, అవభృదము, పండిత సన్మానాలు, మహదాశీర్వచనములు రాత్రికి పుష్పోత్సవం, ఏకాంత సేవలు నిర్వహిస్తారు.

### ఉత్సవాలలో నేడు.....

బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు సాయంత్రం 4 గంటల నుండి శ్రీ అమ్మవారి దేవాలయము, చెర్వుగట్టు, యల్లారెడ్డిగూడెం గ్రామాలలో గజవాహనం సేవతో స్వామి అమ్మవార్ల దివ్యమైన ఊరేగింపు.

## ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి పట్టణంలో బస్టాండ్ వద్ద గల శివాలయాల్లో ఈ నెల 26న నిర్వహించనున్న మహాశివరాత్రి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. శనివారం మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆయన వేముల వీరేశం ఆవిష్కరించారు. కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య. పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, శివాలయం చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, వేముల నరసింహ, ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ, ఎస్‌కె. సమ్మద్, ఇడుకుళ్ళ సంపత్ తదితరులు పాల్గొన్నారు




## ప్రముఖ గాయని వేముల పుష్ప కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి.జి.ఆర్

*నకిరేకల్ ప్రభాతవార్త.ఫిబ్రవరి 8*



నకిరేకల్ పట్టణంలో పన్నాలగూడెం ఇంటి వద్ద ప్రముఖ గాయిని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప జన్మదిన వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక కాంగ్రెస్ నేత తీబిళి ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చ మల శ్రీనివాస్ నరేందర్ లింగాల వెంకన్న వీరార్జున్ రెడ్డి కొండ వెంకన్న ఒగ్గిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూళ్ల టి ఎమ్ ఎస్ టిఎఫ్ జిలా ఉపాధ్యక్షునిగా చిత్తలూరి సత్యనారాయణ

*శాలిగౌరారం ప్రభాతవార్త ఫిబ్రవరి 8*



మోడల్ స్కూళ్ల తరఫున టి ఎస్ ఎమ్ ఎస్ టీ ఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గ కమిటీ ఏర్పాటులో భాగంగా ఏర్పడిన కమిటీలో శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్లో పని చేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులు చిత్తలూరి సత్యనారాయణ టి ఎస్ఎమ్ ఎస్టీ ఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, ఉపాధ్యాయులు కుక్కడపు శ్రీనివాసు, కేతేపల్లి శ్రీనివాస్, కృష్ణయ్య, ఆంజనేయులు తదితర ఉపాధ్యాయులు సత్యనారాయణ సార్ కు అభినందనలు తెలిపారు.

## పేద విద్యార్థిని ఉన్నత చదువుకు చైతన్య రాజు చేయూత

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ చదువుతున్న ఓ పేద విద్యార్థిని చదువుకు హైదరాబాద్ కు చెందిన ప్రసిద్ధ ఆసుపత్రి చైర్మన్ జూకూరి చైతన్య రాజు ఆర్థిక చేయూతనిచ్చారు. చిట్యాల మండలంలోని పేరేపల్లి



గ్రామానికి చెందిన ఆనగంటి గిరి అఖిల దంపతుల కుమార్తె వైష్ణవి చౌటుప్పల్ లోని అరబిందో జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. ఇటీవలే తల్లిని కోల్పోయిన వైష్ణవి తన తండ్రి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని చిట్యాల మాజీ ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న చైతన్య రాజు వెంటనే స్పందించి వైష్ణవి చదువుకు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. శనివారం ఆయన జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైష్ణవికి రూ. 18వేలు ఆర్థిక సహాయం అందించారు. అంతకుముందు జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీపీ సునీత వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పేరేపల్లి ఆగ్రామస్థులు చైతన్య రాజుకు శాలువా కప్పి, తనతో కేకు కట్ చేయించి, స్వీటు తినిపించారు. పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఆనగంటి కిరణ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అంతటి శివకుమార్ నాయకులు గంగాపురం అంజయ్య, శవగోని కరుణాకర్, ఉయ్యాల జగన్, అంతటి భరత్, కొంపల్లి మధు, అంతటి నిఖిల్, గంగాపురం శరత్, ఆనగంటి గోవర్ధన్, అంతటి వినయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం శిల్పాలలో సిద్ధార్థుని జీవితం అద్భుతం

...... కొనియాడిన దక్షిణాసియా బౌద్ధ భిక్షువులు .......

శిల్పాలను వివరించిన శివనాగిరెడ్డి

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ,ఫిబ్రవరి, 8:** తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధ వనం లో శనివారం అంతర్జాతీయ బౌద్ధ భిక్షువులు కలయ తిరిగి అక్కడ శిల్పాలను వీక్షించి కొనియాడారు. బుద్ధ వనములో జరిగిన అంతర్జాతీయ తిపిటక పఠణోత్సవంలో పాల్గొన్న 115 మంది బౌద్ధ భిక్షువులు లలో 27 మంది భారతదేశ బౌద్ధ భిక్షువులు దక్షిణాసియా దేశాల భిక్షువులు శనివారం నాడు బుద్ధవనం ఎంట్రెన్స్ ప్లాజా నుండి ఊరేగింపుగా బయలుదేరి మహా స్తూపం లోని ఆచార్య నాగార్జున శిల్పం ,మహాస్తుపాన్ని అలంకరించిన శిల్పాలు ,బుద్ధ పాదాలు, బుద్ధ చరిత వనం ,శ్రీలంక దేశం బహుకరించిన ఆవుకన బుద్ధుని శిల్పం, స్థూప వనములోని 14 నమూనా స్థూపాలను సందర్శించారు. బుద్ధవనం కన్సల్టెంట్ చరిత్రపరిశోధకులు , బౌద్ధ నిపుణులు శివనాగిరెడ్డి బౌద్ధ భిక్షులకు బుద్ధ వనంలోని వివిధ విభాగాలను అక్కడి శిల్పాల విశేషాలను వివరించారు. బుద్ధ వనంలోని సమావేశ మందిరంలో బుద్ధ వనం పై రూపొందించిన వీడియో ప్రదర్శనను వీక్షించిన అనంతరం శివనాగిరెడ్డి వారికి ఆచార్య నాగార్జునని కాంస్య విగ్రహం వద్ద ఆయన రాసినటువంటి బౌద్ధ తాత్విక గ్రంథాలు, మాధ్యమిక ధన్యవాదాలు గురించి గురించి చెప్పారు. ఆ తరువాత బౌద్ధ భిక్షువులు శ్రీలంక ప్రభుత్వం బహుకరించిన గంటను మోగించి బుద్ధ వనం పర్యటనను ముగించారు. అనంతరం వీరు ప్రపంచ ప్రఖ్యాత బౌద్ధ స్థావరం నాగార్జున కొండను సందర్శించి అక్కడి కట్టడాలు, శిల్పాలను ఆసక్తిగా వీక్షించారు .. నాగర్జున



కొండలోని బౌద్ధ ప్రదర్శనశాలలోని శిల్పాల గురించి మ్యూజియం అధికారి కమలహాసన్ వివరించగా బౌద్ధ భిక్షువులు ఆసక్తిగా ఆలకించి ఆచార్య నాగార్జునడు నడయాడిన నేలపై తాము కూడా అడుగు పెట్టడం తమకెంతో ఆనందాన్నిచ్చిందని ఆచార్య నాగార్జును ని రచనలు ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందా యన్నారు ... ఈ కార్యక్రమంలో మహాబోధి బుద్ధ విహార అధ్యక్షులు కశ్యప బంతే, ఆనంద బంతే, సంఘపాల బంతే ,శ్రీలంక మయన్మార్ ,లావోస్ ,కంబోడియా ,వియత్నాం ,థాయిలాండ్ దేశాల బౌద్ధ భిక్షువులు, అంతర్జాతీయ త్రిపిటక పఠనమండలి వ్యవస్థాపకురాలు వాంగ్మే డిక్షీ( అమెరికా), సభ్యులు నెల్సన్, బుద్ధ వనం అధికారులు శ్యాంసుందర్రావు ,శాసన రక్షిత, రవిచంద్ర, శ్రీనివాస్ రెడ్డి ,నరసింహారావు ,స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

..ఎంఈవో నీరుడు అంజయ్య



**చింతపల్లి,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:** విద్యార్థి చదువుతోపాటు సత్ప్రవర్తన కలిగి ఉండాలని మండల విద్యాధికారి నీరుడు అంజయ్య అన్నారు.శనివారం మండల పరిధిలోని గడియ గౌరారం,విజయమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈవో అంజయ్య పాల్గొని విద్యార్థులకు మెటీరియల్ అందజేసి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సత్ప్రవర్తన కలిగి ఏకాగ్రతతో కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు.పిఆర్ఆర్ ఫౌండేషన్ విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలలో చదివే 10వ తరగతి విద్యార్థులకోసం లాస్ట్ మినిట్ ఇలాంటి రివిజన్ బుక్ విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థుల అభివృద్ధికోసం ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండు రంగారావు ఇలాంటి ఆలోచన చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఫౌండేషన్ మరింత అభివృద్ధి చెంది విద్యతోపాటు విద్యార్థులకు సామాజిక మార్పుపైన అనేక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులు కలలు కనాలి,వాటిని సాకారం చేసుకునే దిశగా పయనించాలని ,దానికోసం పిఆర్ఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండు రంగారావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, వాణి,శ్రీలత,విజమూరు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, ఎండి మొహమ్మద్దీన్ ,లక్ష్మీకుమారి,ఫౌండేషన్ మెంబర్స్ ఆరికంటి మురళి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

....ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**చింతపల్లి,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గడియ గౌరారం, విజయమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయంరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధిం చడం జరిగిందని ఎంఈవో నీరుడు అంజయ్య అన్నారు.మిగతా విద్యార్థు లు సబ్జెక్టులవారిగా వారివారి పాత్ర నిర్వహించారు. ప్రధానో పాధ్యాయులుగా సాయివర్ధన్, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులుగా ప్రణతి, కలెక్టర్‌గా మహమూద్,స్కూల్ డైరెక్టర్‌గా లక్ష్మి, విద్యాశాఖ మంత్రిగా కీర్తన,జిల్లా విద్యాశాఖ అధికారిగా నందిని, ఎమ్మెల్యేగా పి.వంశీ,ఎంపిగా నాని,ఆర్‌జెడి కె.పూజ,మున్సిపల్ చైర్మన్‌గా అశ్విని,చీఫ్ సెక్రటరీగా పి.అరుణ్,సిఈవోగా వరలక్ష్మి,డిప్యూటీ కలెక్టర్‌గా సంజన,సర్పంచ్‌గా వై.దివ్య,పదవతరగతి విద్యార్థులు అధికారులుగా ,రాజకీయ ప్రతినిధులుగా వ్యవహరించడం జరిగిందని తెలిపారు.దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏవిధంగా ఉండాలే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందన్నారు. విద్యార్థులందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే దిశగా కృషి చేయాలని తెలిపారు.ముఖ్యంగా 10వ తరగతి చదివే విద్యార్థులు వారి పై చదువులకు తొలి మెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు ,వారి తల్లి దండ్రులకు పేరు తీసుకువచ్చేవిదంగా అందరూ ఉత్తీర్ణులు కావాలని పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.వెంకటేశం, కె.కృష్ణారెడ్డి, వాణికుమారి, శ్రీలత, హేమ, ఎన్.వెంకటేశ్వర్లు, సుమలత, కృష్ణయ్య, సువర్ణ, అన్నపూర్ణ, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి

దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**పెద్ద అడిశర్లపల్లి, 08 ఫిబ్రవరి ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు వెంకటేశ్వర



స్వామి అనుగ్రహం పొందాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం పిఏపల్లి మండలం బాలాజీ నగర్ లో వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆలయ కమిటి సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్గుగురి వల్లపు రెడ్డి,రమావత్ దస్రు నాయక్,మద సుధాకర్ గౌడ్, అర్వపల్లి నర్సింహ,బొడ్డుపల్లి మహేందర్, ఎర్ర యాదగిరి, రాయినబోయిన శ్రీను,రమావత్ తులిసిరామ్, కర్నాటి రవి,రమావత్ దామోదర్, బన్సీలాల్, నర్సింహ, తదితరులు ఉన్నారు.




## ఢిల్లీ విజయం చారిత్రాత్మక విజయం

జంగిటి మల్లేష్ యాదవ్..



**కొండ మల్లే పల్లి ప్రభాత వార్త ఫిబ్రవరి8** ఈరోజు వెలువడినటువంటి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో చారిత్రాత్మక విజయం సాధించినందున భారతీయ జనతా పార్టీ సంబరాలు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంబ రాన్ని అంటినాయి ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల ప్రధాన కార్యదర్శి జంగిటి మల్లేష్ యాదవ్ గారు మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీ ఆగడాలను లిక్కర్ స్కాంలో ఎన్నో కుంభకోణాలు చేసినటువంటి కేజ్రీ వాల్ ను తన్ని తరిమి తన సొంత నియోజకవర్గంలో కూడా గెలవకుండా బుద్ధి చెప్పినటువంటి న్యూఢిల్లీ ప్రజలకు అభివందనాలు చేయడం జరిగింది రాబోయే రోజులలో కూడా మన తెలంగాణ రాష్ట్రంలో ఈ అవినీతి రేవంత్ పాలనను తరిమికొట్టి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్టీమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి నాయక్ గారు మండల ప్రధాన కార్యదర్శి జితేందర్ మండల ఉపాధ్యక్షులు కుంభం యాదగిరి యువ మోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్ కుమార్ మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎండి జహీర్ గంట శీను రమేష్ చందు రమేష్ శ్రీకాంత్ విజయ్ మల్లేష్ మత్తు గణేష్ నాగ దేవేందర్ శివ తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ విజయంతో నాంపల్లి మండల కేంద్రంలో సంబరాలు



**నాంపల్లి,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:** బిజెపి ఢిల్లీలో విజయం సాధించిన సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాంపల్లి మండల శాఖ అధ్యక్షులు దాచేపల్లి నరసింహ మాట్లాడుతూ అందేరా చలేగా..సూరజ్ నిఖలేగా ,కమల్ నిఖిలేగా అనే స్వర్గీయ అటల్ బిహారి వాజ్పేయ్ మాటలు నేడు నిజమయ్యాయని అన్నారు.ఢిల్లీ గెలవాలి అనే మాటల ప్రతి ఒక్కరి నోట వినిపించిందని ,ప్రధాని నరేంద్రమోడీ ,హోంమంత్రి అమిత్‌షా,దేశ బిజెపి అధ్యక్షులు నడ్డా సారద్యంలో 26 సంవత్సరాల తరువాత ఢిల్లీలో అత్యంత ఘన విజయం సాధించామన్నారు.ఈ విజయం వేలమంది కార్యకర్తల కృషి ఫలితమని అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు ,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**చండూరు,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:** చండూరు హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది.ప్రధానోపాధ్యాయులుగా మానస, కలెక్టర్‌గా లావణ్య ,డిఈవోగా సాక్షి,ఎంపిడివోగా అర్చన, ఎంఈవోగా అలేఖ్య విద్యార్థులు ఒకరోజు అధికారులుగా విధులు నిర్వహించారు. పాఠశాలలో సమస్యలు పరిష్కరించడానికి సలహాలు ఇచ్చారు. పోలా సాయికుమార్ గన్‌మెన్‌గా ,భార్గవ్ రామ్ ఫిజికల్ డైరెక్టర్లుగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఉపాధ్యాయులుగా వివిధ అంశాలను బోధన పరికరాలను ఉపయోగించి ఆకట్టుకునే విదంగా బోధించారు. సాయంత్రం జరిగిన సమావేశంలో వారి అనుభవాలను ఇతర విద్యార్థులతో,ఉపాధ్యాయులతో పంచుకున్నారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వెన్నంటి ఉండి విజయవంతం చేశారు.

# యాదగిరీషుని సేవలో హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజోయ్‌పాల్

## -ఘనస్వాగతం పలికిన జిల్లా, దేవస్థాన యంత్రాంగం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని శనివారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికుముందుగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కర్ రావు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి అంతరాలయంలో అర్చనలు ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని, విశిష్టత తెలిపారు. అనంతరం ముఖ మండపం వద్ద వేదపండితులు వేద మంత్రములతో వేద ఆశీర్వచనం చేసి దీవించారు.అదేవిధంగా ఆలయ ఈఓ భాస్కర్ రావు స్వామి వారి లడ్డూ



ప్రసాదం, స్వామివారి చిత్ర పటాన్ని అందించారు. దర్శనం అనంతరం సుజయ్ పాల్ మీడియాతో .. మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని, ఈ ఆలయ పరిసరాలు ఆధ్యాత్మికత అనుభూతి చెందానని ఆలయ నిర్వహణ తీరు ప్రశంసనీయంగా ఉందని అన్నారు.

## లిక్కర్ మాఫియా కేజ్రీవాల్ ను గద్దె దించి, కాంగ్రెస్ కు గాడిద గుడ్డు ఇచ్చిన ఘనత ఢిల్లీ ఓటర్లదే

*రాజాపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

లిక్కర్ మాఫియా డాన్ కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ పార్టీ కి గాడిద గుడ్డు సీట్లు అందించిన ఢిల్లీ ఓటర్ల తీర్పు దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. శనివారం ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి విజయం సాధించిన అనంతరం రాజాపేట మహాత్మా గాంధీ కూడలి వద్ద సంబరాలు జరుపుకున్నారు. భారతీయ జనతా పార్టీ ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంతో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో సీట్లు పంచుకొని, బాణాసంచాలు కాల్చి కార్యకర్తలు అందరూ సంబరాలు చేసుకున్నారు , ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీ శాసనసభ విజయం సాధించిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి మద్యం పాలసీలో నిందితులైన మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఉప ముఖ్యమంత్రి మనిషిపొడియా, సత్యంద్రాజైన్ తదితరులు అందరికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పారని, అదేవిదంగా కాంగ్రెస్ పార్టికి గాడిద గుడ్డు ఇచ్చారని, ప్రజలు అవినీతితో విసిగిపోయి ఆమ్‌ఆద్మీ



పార్టికి తగిన గుణ పాఠం చెప్పారని తెలిపారు, అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇదే స్ఫూర్తితో అన్ని స్థానాలు భారతీయ జనతా పార్టి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మాజి అధ్యక్షులు కాయితీ బాలిరెడ్డి, కిసానమోర్చా అధ్యక్షులు, ఎర్ర గోకుల వినోద్, మెండు భగవాన్ రెడ్డి, రాజపేట పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శెంకరు,రేణికుంట మాజి ఉపసర్పంచ్ బూర్గు శేఖర్ రెడ్డి,చల్మలపల్లి లక్ష్మణ్, భూక్యా శ్రీను నాయక్, గవ్వల సిద్దేశ్వర్,బెడిద కృష్ణ, ఐరేణి శ్రీధర్, కోయ మధు, కోయ ఉపేందర్, చిగుళ్ళ బీరయ్య, రంగ నరేష్, కాకల నవీన్, సోమసాని చెంద్రమోహన్, గణేష్ నాయక్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నినాదాలు చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

## ఆలేరు డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకునికి డాక్టరేట్

*ఆలేరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కెమిస్ట్రీ అధ్యాపకులు కందుకూరి వెంకటేశ్వర్లు తెలంగాణ యూనివర్సిటీ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగం లో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వాసం చంద్రశేఖర్ పర్యవేక్షణలో స్టడీస్ ఆన్ మీథేన్ డికంపోజిషన్ ఓవర్ నికెల్ బేస్డ్ హెటిరోజీనియస్ క్యాటలిస్ట్స్ ఫర్ మాలిక్యులార్ హైడ్రోజన్ ప్రొడక్షన్" అనే అంశంపై పరిశోధన జరిపారు.ఈ సందర్భంగా జరిగిన మోఖిక పరీక్షకు ఎక్స్ టర్నల్ ఎగ్జామినర్ గా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్ జ్యోతి హాజరై పరిశోధన సింధాంత గ్రంథంపై , హైడ్రోజన్ ఉత్పత్తిపై విస్తృతమైన ప్రశ్నలు లేవనెత్తారు. ఎక్స్ టర్నల్ ఎగ్జామినర్ అడిగిన అన్ని ప్రశ్నలకు పరిశోధక విద్యార్థి ప్రయోగాత్మకమైన ఉదాహరణలతో సమాధానాలు ఇవ్వడంతో ఎక్స్ టర్నల్ ఎగ్జామినర్ పరిశోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.పర్యావరణానికి హాని కలిగించని హైడ్రోజన్ ఇంధనాన్ని తక్కువ ఖర్చులో ఉత్పత్తి చేయడం, ప్రస్తుత ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా హైడ్రోజన్ ఇంధన ఉపయోగాలను తన సిద్ధాంత గ్రంథంలో తెలియజేసినందుకు సంతృప్తి వ్యక్తం చేసి పీహెచ్ డి డిగ్రీ ప్రదానానికి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా కెమిస్ట్రీ అధ్యాపకులు డా. కందుకూరి వెంకటేశ్వర్లు కి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అభినందన సభ జరిగింది. ప్రధానాచార్యులు ప్రొఫెసర్ రాజారామ్ మాట్లాడుతూ అధ్యాపకులు పిహెచ్ డి డిగ్రీ సాధించడాన్ని లైఫ్ టైం అఛీవ్ మెంట్ గా పేర్కొన్నారు. కళాశాలలో తొమ్మిది మంది అధ్యాపకులు డాక్టరేట్ ను కలిగి ఉండటం కళాశాలకు గర్వకారణం అనీ విద్యార్థులు ఈ అధ్యాపకుల నుండి స్ఫూర్తి ని పొందాలనీ, వారి జ్ఞానాన్ని తమ ఎదుగుదలకు మెట్లుగా మలచుకోవాలి అనీ పిలుపునిచ్చారు. కార్యక్రమం లో పాల్గొన్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు డా. వెంకటేశ్వర్లు కు అభినందనలు తెలిపారు. ఇందరి అభిమానాన్ని పొందటానికి తనకు తల్లిదండ్రులు చదువు చెప్పించటం కారణం అంటూ డా. వెంకటేశ్వర్లు వారితో పాటు ప్రోత్సహించిన, సత్కరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## మోటకొండూర్ కాంగ్రేస్ పార్టీ పాత మండల ,గ్రామశాఖ, కమిటీలన్ని రద్దు

*మోటకొండూర్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



టి పి సి సి,డి సి సి,తెల ంగాణా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆ లేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స మావేశం ఏర్పాటు చేసి వ ండల లంలోని కాంగ్రెస్ పార్టీ పాత గ్రామ శాఖలు, మండల కమి టీలన్నీ రద్దు చేస్తున్నట్లు మండలంలో త్వరలో నూతన గ్రామ కమిటీలు మండల కమిటీ పూర్తిస్థాయిలో వేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగపురం మల్లేష్ తెలిపారు. ఆదేశాలను అందరు గమనించి తదుపరి నిర్వహించే నూతన కమిటీలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోంతం మోహన్ రెడ్డి, వంగాల మల్లేష్ గౌడ్, జూకంటి మధు, భూమండ్ల శ్రీనివాస్, గిరబోయిన మల్కయ్య, రేగు శ్రీనివాస్,సునిల్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

*మోటకొండూర్ ఫిబ్రవరి 8*

ప్రమాదంలో కుక్క అడ్డం వచ్చిన ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంపై నుండి గాయలుపాలైన ఘటన మండలంలోని రాయగిరి మోత్కూరు ప్రధాన రహదారిలో గల ముత్తిరెడ్డిగుడేం గ్రామంలో వైన్స్ ఆవరణలో చోటు చేసుకుంది, హైదారాబాద్ లోని ఉప్పల్ కి చెందిన పటేర్ విరన్న (50) తమ వ్యక్తి గత పనుల రీత్యా తమ సొంత గ్రామం అయిన ఆలేరు శనివారం ఉదయం బయలుదేరాడు. రాయగిరి నుండి ఆలేరు కు వెళ్ళాల్సి ఉండగా దారి తప్పి మోత్కూరు రహదిరిలోకి వచ్చాడు.అలా ప్రయాణిస్తున్న క్రమంలో



ముత్తిరెడ్డిగూడెం గ్రామ శివారులో వైన్స్ కి ఆవరణలో ఒక కుక్క అతనికి వాహనానికి అడ్డుగా రావడంతో సడన్ బ్రేక్ వేయడంతో ఒక్కసారిగా తన వాహనం పై నుండి కింద పడ్డాడు.ఈ ఘటనలో హా వ్యక్తికి తలకు ,మోచేతికి గాయాలు అయ్యాయి,వెంటనే గమనించిన స్థానికులు అతన్ని రోడ్డు పక్కకు పడుకోబెట్టి అంబులెన్స్ కి సమాచారం అంచించారు.ఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్ గాయాలైన అతన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పలు సమస్యలపై మంత్రి ని కలసిన మండల నాయకులు

*.మాడుగులపల్లి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త.*




మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని శనివారం నాడు,మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, లోని అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మండల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టెందుకు అవసరమైన నిధులుకేటాయించాలని, కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమపథకాల కేటాయింపు లో, మండలం పై ప్రత్యేక దృష్టిసరించి అధికప్రాధాన్యత కల్పించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకు పోవడం లో, కాంగ్రేస్ పార్టీ నాయకులు కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలలో నూటికి నూరుశాతం సీట్లలో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి పిఆర్, తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, మండలం కాంగ్రేస్ కమిటీ మాజీ అధ్యక్షుడు దామిడి గోపాలకృష్ణారెడ్డి, తోపుచర్ల గ్రామ, తాజామాజీ సర్పంచ్ మంగ యాదగిరి,కట్టా శ్రీనివాస్ రెడ్డి, ఆరూరి రమేష్, దేవిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉగ్గం రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

*భువనగిరి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :*

వరంగల్ ,ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్య క్రమం రద్దు చేయడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిం ర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని



జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరి ంచా లని , ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

## మాజి ఎమ్మెల్యే సునీత పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు.

*.ఆలేరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



ఆలేరు మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుల గంగుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంది గడ్డ తండాలో సీలింగ్ ల్యాండ్ ను అక్రమంగా ఆక్రమించుకొని పట్టా చేయించుకుని దందాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమం లో మోతిలాల్ నాయక్ ,మాజి సర్పంచ్ లు కోటగిరి పాండరి, బక్క రాంప్రసాద్, మాజి వైస్ ఎంపీపీ కొరుకొప్పుల కిష్టయ్య, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు మామిడాల భాను చందర్, యూత్ మండల అధ్యక్షులు ఐలి కృష్ణ, వడ్ల శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

నల్లగొండ,వరంగల్,ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. శనివారం స్థానికంగా అయన మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నిఅమలు చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల, మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇప్పించేందుకు హెల్త్‌కార్డులు ఇప్పిస్తానని,గురుకులాల్లో పనివేళలు మార్చడం, ఉపాధ్యాయులకు మంచి పీఆర్సి ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు.దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పలు రకాల బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రవినాయక్, ప్రధానోపాధ్యాయులు గోపినాయక్, చల్లారవికుమార్‌యాదవ్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు వీరరాఘవులు, బిసి



ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్, రాష్ట్ర నాయకులు వసుల కాశీయాదవ్, టీజివి జిల్లా అధ్యక్షుడు కృష్ణకాంత్‌నాయక్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చాపల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అంబటి శ్రీనివాస్, పులిజాల విష్ణుకుమార్, మాలి సైదులు, మెండె వెంకట్‌యాదవ్, జానయ్యగౌడ్, జానపాటి శ్రీనివాస్, దయాకర్, భగవాన్, వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సంబురాలు జరుపుకున్న బీజేపీ శ్రేణులు

.మాడుగులపల్లి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త



.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ (భారతీయ జనతా పార్టీ ) 70 అసెంబ్లీ స్థానాలకు గాను 46 స్థానాలను కైవసం చేసుకుని, దేశ రాజధానిలో, నరేంద్ర మోడీ చరిష్మా తో, బీజేపీ ఉమ్మడి సహకారం తో బీజేపీ విజయం సాధించడం తో, తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ జిల్లా అధ్యక్షులను, నూతన మండల అధ్యక్షులను నియమించిన క్రమంలో, గ్రామీణ స్థాయిలో, భూత్ స్థాయిలో, నూతన మండల అధ్యక్షులుగా మాపై మరింత బాధ్యత పెరిగిందని, మరింత ఉత్సాహం తో పార్టీ అభివృద్ధి కి, పార్టీ పటిష్టతకు మండల నాయకత్వన్ని సమన్వయ పరుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ఢిల్లీ ఎన్నికల విజయోత్సవం సందర్భంగా, మండల బీజేపీ అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో,టపాసులు పెల్చి, మిఠాయిలు,తినిపించుకున్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి, బొమ్మకంటి నర్సింహ్, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, కడారి వెంకట్ రెడ్డి, గుడుగుంట్ల శ్రీనివాస్, గురు స్వామి, సైదులు, దారమళ్ళ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పత్తుల విక్రయాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

స్వయం సహాయక సంఘాల మహిళల స్వయం సమృద్ధి కొరకు అందిస్తున్న రుణాలతో ఉత్పత్తి చేస్తున్న వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎడవెల్లి శేఖర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న మినీ సరస్ ఫెయిర్ 2025 లో ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యులు వారి జీవనోపాదులు మెరుగుపరుచుకునేందుకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని మార్కెట్ డిమాండ్ కనుగు నం గా సరికొత్త ఆకృతులతో ఆకర్షణీ యంగా రూపొందించు కొని బహిరంగ మార్కెట్ పోటీని తట్టుకోవాలన్నారు. అందుకు అవసరమైన కార్యాచరణను వివో ఏలు చేపట్టాలన్నారు. అనంతరం వారికి గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు మంగమ్మ, ఏపీఎం.ఎస్.అశోక్ కుమార్, సీసీలు దేవ్ సింగ్, హేమ నాయక్, మురళి, పలువు రు వివోఏలు పాల్గొన్నారు.




## దయాలసిస్ మాయా..డబ్బులిస్తేనే ఇంజక్షన్

### లేదంటే ఉత్తుత్తి వైద్యం..పట్టించుకోని వైద్యాధికారులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలోని దయాలసిస్ కేంద్రం అక్రమాలకు నిలయంగా మారింది. మూత్రపిండాలు విఫలమైనరోగుల సౌకర్యార్థం మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రభుత్వం అధునిక దయాలసిస్ యూనిట్ నెలకొల్పగా రోగుల తాకిడి పెరిగింది.ఇదే అదనుగా దయాలసిస్ ఇంచార్జి ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ దయాలసిస్ కొరకు వచ్చిన రోగుల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తున్నాడనే విమర్శలువినవస్తున్నాయి. ఈపిఓ ఇంజక్షన్‌కు రూ.250లు డబ్బులిస్తే సరే..లేదంటే షిఫ్ట్ చేంజ్..క్లస్టర్ మేనేజర్ సహాయంతో ఫిస్టులాలు పొగొట్టే జగ్గర్లుసుమారు రూ.12వేల నుండి 14 వేల వరకు సొమ్ము చేసుకుంటున్నారని పలువురు బాధితులు పేర్కొంటున్నారు. డబ్బులు ఎందుకు ఇవ్వాలని దయాలసిస్ మోడ్ అన్ చేయకుండా ఐపియాలో పెట్టే దమ్మి దయాలసిస్ చేసి ఇంజక్షన్ వేయకుండానే బయటకు పంపిస్తున్నట్లు రోగులు ఆరోపిస్తున్నారు. దయాలసిస్ పేషంట్స్ అర్హత లేని వ్యక్తులతో జాగులార్లు వేయించి వేలకు వేలు డబ్బులు తీసుకుంటున్నారు. సిబ్బంది నిర్వాకం పట్ల ఓ రోగి ఆత్మహత్య చేసుకున్న ప్రవారం సాగుతున్నప్పటికీ వైద్యాధికారులు చర్యలు తీసుకోకపోవడం విస్మయానికి కలిగిస్తోంది. దయాలసిస్ రోగుల నుండి నగదు వసూళ్లకు సంబంధించిన విషయాలు బయటకు పొక్కితే మీ అంతు చూస్తానని, టెక్నీషియన్‌లను బెదిరింపులకు చేస్తుండడంతోఎవరు సాహసించడం లేదు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పదే పదే వైద్యులను ఆదేశిస్తున్న ఎమ్మెల్యే దయాలసిస్ కేంద్రంలో జరుగుతున్న అక్రమాలపై విచారించి రోగులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:



ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు చేరువ చేసే లక్ష్యంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో దుబ్బా క్వార్టర్స్ లో మెగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించేలా వారికి మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్యాధిక సిబ్బంది అందుబాటులో ఉంటుందన్నారు. ఈ శిబిరంలో 85 మంది రోగులకు బి పి, హెచ్ ఐ వి, మధుమేహం, థైరాయిడ్ తదితర పరీక్షల కొరకు రక్త నమూనాలను సేకరించి జిల్లా కేంద్ర లేబరేటరీ పంపినట్లు తెలిపారు. సాధారణ ప్రసవాలను ప్రోత్స హించేందుకు గర్భిణీలకు ప్రతి నెల వైద్య పరీక్షలతో పాటు రక్తహీనత లేకుండా ఐరన్ టాబ్లెట్స్ మందులు ఉచితంగా అందజేస్తున్న ట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శిబిరానికి రాలేని వారు ఈనెల 10న స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతంగి వెంకయ్య, వైద్యారోగ్య సిబ్బంది శ్రవణ్ కుమార్, మేఘన, నాగిరెడ్డి, వెంకన్న పుట్ట గోపాల్ రెడ్డి, ఏ ఎన్ ఎం లు నూర్జహాన్, సరోజ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## బడ్జెట్‌కు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జిలతో నిరసన

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ శనివారం ఎంసిపిఐయూ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలతో నిరసన ప్రదర్శనకార్యక్రమాన్ని చేపట్టారు. కమ్యూనిస్టు కోఆర్డినేషన్ జాతీయ కమిటీల పిలుపు మేరకు చేపట్టిన నిరసన ప్రదర్శనలో కేంద్రకమిటి సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం కేంద్ర బడ్జెట్ సంపన్న వర్గాల కోసమే ప్రవేశపెట్టినట్టున్నదన్నారు.విభజన హామీలు విస్మరించి తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా ఉందన్నారు. విద్యా వైద్యం కనీస అవసరాలను తీర్చలేని విధంగా ఉన్న బడ్జెట్‌ను సవరించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, రాష్ట్ర కమిటి సభ్యులు పోతుగంటి కాశీ, జిల్లా నాయకులు భరత్, మల్లేష్, సందీప్, జ్యోతి, వినయ్, కమలమ్మ, సాలమ్మ, నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని బకల్వాడి పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి చక్కని ప్రతిభ కనబరిచారు.సహచర విద్యార్థులకు ఉపాధ్యాయుని పాత్రలో పాఠాలు బోధించడం, అధికారులుగా వ్యవహరించడంతో పాఠశాల వాతావరణం ఉత్సాహంగా ఆహ్లాదకరంగా మారింది. చిన్నారులు ఆకర్షణీయమైన వేషాధారణలతో చూపరులను ఆకట్టుకునేలా హుందాతనంతో తాము పోషించిన పాత్రలో మమేకయ్యారు. అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలు, నిర్వాహకులుగా మాధవి, శ్రీనివాస్‌రావు, చిన్నయ్య, విటి, అజ్మత్‌ఖాన్, సైదులు, జియాఉద్దీన్,పద్మావతి, మక్బూ, రాజు, వెంకయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

. త్రిపురారం. ప్రభాతవార్త:

మండలంలోని చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సుపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి చక్కని ప్రతిభ కనబరిచారు. సహచర విద్యార్థులకు ఉపాధ్యాయుని పాత్రలో పాఠాలు బోధించడం, అధికారులకు వ్యవహరించడంతో పాఠశాల వాతావరణం ఉత్సాహంగా ఆహ్లాదకరంగా మారింది. చిన్నారులు ఆకర్షణీయమైన వేషాధారణలతో చూపరులను ఆకట్టుకునేలా హుందాతనంతో తాము పోషించిన పాత్రలో మమేకమయ్యారు. జిల్లా కలెక్టర్ గా రమావత్ గౌతమ్, జిల్లా విద్యాశాఖ అధికారిగా బొల్లి గోర్ల శ్రీరామ్, తహ శీ ల్దార్ గా అక్షయ, ఎంపీడీవో గా సాత్విక, ఎంఈఓ గా బాలాజీ, ప్రధానోపాధ్యాయులకు వాంకుడోత్ దుర్గాప్రసాద్ లు బాధ్యతగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, ఉపాధ్యాయులు నరసింహస్వామి, లక్ష్మీ, దశరథ నాయక్, శ్రీనివాస్ నరేందర్, ఝాన్సీ విజయలక్ష్మి లలిత నీలిమ తిరుపతమ్మ లు అభినందించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు



# రాజధాని ఢిల్లీలో బిజెపి విజయం పట్ల సంబరాలు

## బాణసంచా కాల్చి స్వీట్లు పంచిన బిజెపి నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ భారీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి నాయకులు శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో సంబరాలు నిర్వహించారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని నారపురెడ్డి ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు ఇందిరాచౌక్ సమీపంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంచి పెట్టి హర్షం వ క్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు గంగసాని నారపురెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఏ ఎన్నికలు జరిగినా ప్రజలుమోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ బిజెపి పార్టీకి విజయాన్ని అందిస్తున్నారని అన్నారు. ఢిల్లీలో అవినీతి ప్రభుత్వమైన ఆప్ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీ కొట్టి దేశ సమైక్యత, అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని నమ్మి గెలిపించారని



అన్నారు. ఆప్ ప్రభుత్వం లిక్కర్ కుంభకోణం, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు సరైన రీతిలోతీర్పిచ్చి బిజెపికి దేశ రాజధానిలో అధికారం ఇచ్చారని అన్నారు. త్వరలో దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి కాషాయజెండా ఎగిరి తెలంగాణలో సైతం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు ఇంటి రవి, మాజీ మండలపార్టీ అధ్యక్షుడుకోటిరెడ్డి, రామరాజు, అంకతిఅప్పయ్య, కంటు నాగరాజు, విజయ్, మురళి, గుండా గోపి, ఉపేందర్, నరేష్, హరీష్ పాల్గొన్నారు.

# ట్రంప్ దిష్టిబొమ్మ దహనం దగ్ధం

నేరేడుచర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

అమెరికాలో నివసిస్తున్న భారతీయుల పట్ల ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ అవలంబిస్తున్న నియంత్రత్వ ధోరణిని నిరసిస్తూ శనివారం సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి వద్ద దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ అమెరికా లో అక్రమంగా నివసిస్తున్న భారతీయులకు ట్రంప్ కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి ఒకే టాయిలెట్ ఉన్న విమానంలో 250 మందిని పంపించడం దారుణమన్నారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ప్రపంచ పోలీసుగా మారి ప్రపంచ దేశాల్ని తన ఆధిపత్యంలో ఉంచుకునేందుకు మరో హిట్లర్ లాగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు. వలసవాదులను దేశం నుండి బయటకు పంపించే భాగంలో ట్రంప్ వ్యవహార శైలిని భారతీయులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా



నాయకులు వాసా కరుణాకర్, వ్యవసాయ కార్మిక సంఘం అంబటి బిక్షం, హుజూర్నగర్ కోదాడ సంయుక్త కార్యదర్శి వాసపల్లయ్య, పి ఓ డబ్ల్యు హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షురాలు చందన బోయిన లక్ష్మి, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, రెడ్డిపల్లి వినయ్, మాతాంగి విజయ్, రజాక్ సయ్యద్, ఉబపల్లి సైదులు, శ్యామల నాగేంద్ర మాలాంబి జానీ బేగం తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం

నేరేడు చర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

గత ఆగస్టు నెలలో ఎస్ సి వర్గీకరణ ను రాష్ట్రాలకు అప్పగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని గౌరవించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను వర్గీకరించేందుకు అసెంబ్లీ సాక్షిగా ఆమోదించినందుకు హర్షంవ్యక్తం చేస్తూ శనివారం నేరేడుచర్ల లో స్థానిక ప్రధాన కుదలి వద్ద వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్ పి టిసి రాపోలు నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు భార్గవ సైదులు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్దవంగా రామకృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపంగా అజయ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ



శ్రీను , కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ సిద్దవంగ సైదులు , పాండు నాయక్ , మచ్చ గోపాల్ , పల్లె భాస్కర్ , మహేష్ వీరబాబు , వెంకటేష్ , వెంకన్న , దార వెంకటేష్ , కర్ణాకర్ , నరేందర్ , వడ్లమూడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో బాణసంచా కాలుస్తున్న బిజెపి శ్రేణులుబిజెపి విజయోత్సవం

నేరేడుచర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపొందిన సందర్భంగా శనివారం సాయంత్రం నేరేడుచర్ల లో విజయోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఉరిమళ్ల రామమూర్తి, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి, కార్యదర్శి చింతకుంట్ల రాజేష్ రెడ్డి, బూతు అధ్యక్షులు అంబటి నాగేశ్వరరావు, బిజెపి నాయకులు జూలూరి అశోక్, నర్రి నాయక్ మెట్టు శ్రీనివాసరెడ్డి, మెట్టు మధు, , తాళ్లూరి రమేష్ నాయుడు, ,చిన్నపల్లి శ్రీను,, సమ్మెట నాగరాజు, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, కొణతం కిరణ్, దేవిరెడ్డి నాగిరెడ్డి, రూపాని ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ కొణతం సీతారాం రెడ్డి మరణం విచారకరం

నేరేడుచర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సీతారాం రెడ్డి మరణం విచారకరమని కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. నేరేడుచర్ల మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నేత కొణతం సీతారాంరెడ్డి ఈనెల 4 న అనారోగ్యం తో మృతి చెందగా శనివారం నేరేడుచర్ల లోని ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 23 సంవత్సరాలు సర్పంచ్ గా నేరేడుచర్ల పట్టణ ప్రజలుకు ఎన్నో సేవలు అందించారని, అలాగే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. సీతారామరెడ్డి సతీమణితో పాటు కుమారులు మాధవరెడ్డి , నారాయణరెడ్డి లను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, అలక సరిత సైదిరెడ్డి, సహకార సంఘం .డైరెక్టర్ . దేవులపల్లి శంకరాచారి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణతం చిన సీతారాం రెడ్డి, బైరెడ్డి జితేందర్ రెడ్డి, దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి, కొణతం ఆదిరెడ్డి, రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమావత్ పాండు నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# శ్రీవెంకటేశ్వరునికి ఘనంగా అభిషేకములు, అర్చనలు

మేళ్లచెరువు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదా భూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక అభిషే కములు, అర్చనలు, హారతులు, విష్ణుసహస్రనామ స్తోత్రపా రాయణములు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీసేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణ మాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో గల పట్టణంలోని దద్దనాలచెరువు కాలనీ, మల్లన్ననగర్, ఎన్‌జీవోస్ కాలనీ, టీచర్స్ కాలనీ, సీతారాంనగర్, సాయిబాబా థియే టర్ వీధి, సుందరయ్యనగర్, ఫణిగిరిగట్టు, మాధవరాయినిగూడెం ప్రాంతాల్లో విద్యుత్ పనుల నిమిత్తం ఆదివారం ఉదయం 8గం. నుంచి 11గం.వరకు విద్యుత్ సరఫరాకు తాత్కాలిక అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాంప్రసాద్ తెలిపారు. విద్యుత్ లైన్ల సరిచేయడం, కంపచెట్లు తొలగించడం, స్తంభాలు సరిచేయడం వంటి పనుల వల్ల విద్యుత్ సరఫరా ఈ ప్రాంతాల్లో తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు మెరుగైన విద్యుత్ సేవల కోసం అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# చిల్లేపల్లి టోల్ వసూళ్లలో పాత పద్ధతి పాటించాలి

నేరేడుచర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్తా



నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి టోల్గేట్ వద్ద టోల్ వసూలు విషయంలో గత పద్ధతి అనుసరించాలని అఖిల భారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను డిమాండ్ చేశారు. శనివారం నేరేడుచర్ల పట్టణ, మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ .గతంలో టోల్గేట్ వసూలు 20 కిలోమీటర్ల పరిధిలో వాహనాలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారని, నేడు అదే నిబంధనలు పాటించాలని, అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అర్ధరాత్రి పూట ఎవరికీ తెలియ చెప్పకుండా, సమాచారం లేకుండా అర్ధాంతరంగా ఎందుకు టోల్ వసూలు ప్రారంభించారని ప్రశ్నించారు. టోల్ గేట్ ప్రారంభించే ముందు కనీసం పత్రికల ద్వారా నైనా తెలియచేయాలని అన్నారు ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా పాల్పడితే ఏఐవైఎఫ్ తో పాటు అన్ని ప్రజాసంఘాలను, సామాజిక సంస్థలను కలుపుకొని ఉద్యమం చేసి టోల్గేట్ యాజమాన్యం మెడలు వంచుతామని హెచ్చరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్మరాజు వెంకట్ పట్టణ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు పరికె భరత్, వివేక్,జయత్ నక్క వెంకట్ ఎస్ కె సైదా లు పాల్గొన్నారు

# కొండరెడ్లు ఆలోచనలకు పదును పెట్టాలి

**అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**పొలాలు ఉన్నవారికి ఆయిల్ ఫాం పంటలు వేయించాలి**

**అంతర్ పంటలపై దృష్టిసారించాలి**

**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*దమ్మపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:*



కొండరెడ్లు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, ఆలోచనలకు పదును పెడుతూ జీవన స్థితి గతులను మరింతగా మెరుగు పర్చుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పూసుకుంట గ్రామంలో భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహులతో కలిసి కలెక్టర్ పర్యటించారు. ఈ క్రమంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మౌలిక వసతులపై ఆరా తీసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండరెడ్ల గిరిజన కుటుంబాలలో చదువుకున్న పిల్లలు ఉంటే వారికి తగిన శిక్షణలు ఇప్పించి ఆర్థిక వెసులుబాటు కల్పించడం జరుగుతుందని అన్నారు. రోగాల బారిన పడినప్పుడు మూఢనమ్మకాలను నమ్మవద్దని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు చేయించుకోవాలన్నారు. గ్రామాలలో దొరికే ఔషధ గుణాలకు సంబంధించిన మొక్కల ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల వైపు దృష్టి మల్లేల ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. పశు పోషణకు షెడ్డుల నిర్మాణం చేపట్టి పాల డైరీ సౌకర్యం కల్పించాలని, పొలాలు ఉన్నవారికి పామాయిల్ పంటలు వేయించి అంతర్ పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఉమ్మడి కుటుంబాలతో కలిసి ఉన్నవారికి బర్రెలు, మేకలు, గొర్రెలు, ఆవులు ఇప్పిస్తామని మేత కొరకు మున చెట్లు, వేరుశనగ చెట్లు, సుబాబుల్ చెట్ల మొక్కలు వేసుకునేలా శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం, ఐటిడిఏ ద్వారా అందిస్తున్న మౌలిక వసతులు, ఇతర అంశాలపై కొండరెడ్లకు వివరించారు. కొండరెడ్ల గిరిజన కుటుంబాలు గొడవలు చేసుకోకుండా ఆలోచనలకు పదును పెట్టి కష్టపడి పనిచేసి అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఐటిడిఏ పిఓ బి రాహుల్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మీకు కావల్సిన మౌలిక వసతుల గురించి మీ దగ్గరికి వచ్చే అధికారులకు క్లుప్తంగా తెలియజేయాలన్నారు. ప్రస్తుతం ఐటిడిఏ ద్వారా కొండరెడ్ల గిరిజన కుటుంబాలలోని యువతీ యువకులకు వెదురుతో వివిధ రకాలైన కళాఖండాలు తయారు చేయడానికి కేరళలో శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. అదే విధంగా ఉత్సాహంగా ఉన్న గిరిజన కుటుంబాలకు తేనెటీగల పెంపకంపై శిక్షణ అందిస్తామన్నారు. ఇటీవల మంత్రి సందర్శించినప్పుడు గ్రామస్థుల కోరిక మేరకు



టెంట్‌హౌస్, పవర్ టిల్లర్‌లతోపాటు రూ.21.80లక్షలతో వివిధ యంత్రాలు ఇవ్వడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, తహశీల్దార్ వాణి, ఎంపిడిఓ రవీందర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి డిఇ వెంకటేశ్వర్లు, డిఇ శ్రీనివాస్, ఐటిడిఎ డిఇ బాపనయ్య, ఇజిఎస్ ఎపిఓ సుధాకర్, డిఎఫ్ఓ కరుణాకరచారి పలు శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద యువకుడి వైద్యానికి హెల్పింగ్ హాండ్స్ సాయం

*ధర్మపురి ప్రభాతవార్త.*

ధర్మపురి మండలం గోవిందు పల్లె గ్రామానికి చెందిన అంగలి మనోజ్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతుండగా నేరెళ్ల, గోవిందుపల్లె గ్రామాలకు చెందిన హెల్పింగ్ హాండ్స్ సభ్యులు రూ. 7500 సాయం అందించారు.

## తల్లాడ తహశీల్దార్‌గా వి.సురేష్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ

*తల్లాడ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*



తల్లాడ తహశీల్దార్‌గా వి.సురేష్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు ఇంఛార్జి తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన ఏ. వనజ కాళేశ్వరం జోన్‌కు బదిలీ అయ్యారు. సురేష్‌కుమార్ గతంలో గిర్దావర్‌గా సమర్థవంతంగా విధులు నిర్వర్తించారనే పేరుంది. ఈ సందర్భంగా తహశీల్దార్‌కు గిర్దావర్ ఎం. భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్, సిబ్బంది మిర్జా జానీ షరీఫ్, నల్లొండ శ్రీను, షేక్ సాజిద్, కోలా వెంకటేశ్వర్లు, చిట్టెమ్మ, ధరణి ఆపరేటర్ రవి తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతని పూర్తి చేయాలని సిబ్బందిని కోరారు. మండలానికి దాదాపు మూడు వేల దరఖాస్తులు వచ్చాయని, ఆదివారం నాడు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని కోరారు.

## బిజెపి గెలుపు పట్ల తల్లాడలో సంబరాలు

*తల్లాడ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*



ఢిల్లీలో అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుని బిజెపి పార్టీ విజయం పట్ల ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవకి వాసుదేవరావు, తేజావత్ బాలాజీ నాయక్, సంగీతం సాయిచంద్, చోడ నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, పులి వెంకటేశ్వర్లు, ఉదయగిరి రామారావు, వేము అశోక్, సలిగంజి పుల్లారావు, బత్తుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పైడి సేవలు మరువలేనివి

*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :*

మండలంలోని పట్వారిగూడెం గ్రామంలో శుక్రవారం ప్రతిష్టించిన శ్రీ అన్నపూర్ణా సహిత కాశీ విశ్వేశ్వర స్వామి ,నవగ్రహ, విశ్వకర్మ , గాయత్రీ , దేవతల విగ్రహాలతో పాటుగా నూతన ధ్వజ స్తంభ ప్రతిష్టా కార్యక్రమానికి విశేష సేవలందించిన మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ను గ్రామస్తులు శనివారం ఘనంగా సత్కరించారు. అదేవిధంగా శివ మాలాధారులు శ్రీరాముల వెంకటేశ్వరరావు ,జానకి రామాచారి గురుస్వాములను కూడా గ్రామస్థులు శాలువా తో సత్కరించటం జరిగింది. గత నెల రోజులు గా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను తమ భుజ స్కందాలపై వేసుకొని రేయి పగలు శ్రమించి న గురుస్వాములను ఎప్పటికప్పుడు తన వెనుక ఉండి సూచనలు ,సలహాలు ఇవ్వడమే గాకుండా ఆర్థిక తోడ్పాటు ను అందిస్తూ పలువురు గ్రామస్థుల మనసులను ఆకట్టుకున్న



పైడిని సత్కరించటం తమ వంతు కనీస ధర్మమని గురుస్వాములు కొనియాడారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం వివిధ రకాలుగా తోడ్పాటు నందించిన విరాళ దాతలకు , అన్నదాతలు అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ ,రేగళ్ల సతీష్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు యువకులు , గ్రామస్తులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద స్వామి విగ్రహ ప్రతిష్ఠ

*తల్లాడ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో శ్రీ వీరబ్రహ్మేంద స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. వీరబ్రహ్మ మఠం ఆస్థాన పండితులు శ్రీ రామడుగు నరసింహాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.



## ఢిల్లీ పీఠం కైవసం చేసుకున్న సందర్భంగా బిజెపి సంబరాలు

*పెనుబల్లి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీ పీఠం కైవసం చేసుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మండల అధ్యక్షులు బొర్రనరసింహారావు ఆధ్వర్యంలో వియం. బంజర రింగ్ సెంటర్లో టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పడిగల మధుసూదన్, పేర్ల మహేష్, కొనకాల వెంకటస్వామి, నాయుడు గోవర్ధన్, గాయం నాగరాజు, సత్యనారాయణ, కోట శ్రీమంతుడు, పాలెపు సతీష్,కేతేపల్లి బాను, వదినేపల్లి నవీన్, పెరుగు రవి, నాగబండి వెంకటేశ్వరరావు, గోదా శ్రీను, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నిర్వహణపై డిఈ పరిశీలన

*పెనుబల్లి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలంలో త్రాగునీటి నిర్వహణపై శనివారం సంబంధిత శాఖ అధికారులతో రక్షిత మంచినీటి శాఖ డిఈ పరిశీలించారు. గ్రామాల్లో వేసవి కాలం దృష్ట్యా మంచినీటి ఎద్దడి తలెత్తకుండా మిషన్ భగీరథ నీటిసరఫరాతో పాటు స్థానికంగా ఉన్న బోర్లు నిర్వహణపై నీటి సరఫరా సజావుగా సాగేందుకు పర్యటిస్తున్నారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంక్‌లను పరిశుభ్రంగా ఉంచి, మంచినీటి సరఫరా చేసే పైపుల లీకేజీలను అరికట్టాలని, త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. త్రాగునీటి సమస్యలపై ప్రజలు ఇబ్బంది పడకుండా పూర్తి స్థాయిచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వహించాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట

)ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశమందిరం లో పిబ్రవరి 27 న నిర్వహించబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పి ఓ, ఎ పి ఓ లకు నిర్వహించిన శిక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పిబ్రవరి 27 నాడు నిర్వహించడం జరుగుతుందని ఎ ఒక్కరికి విధుల నుండి మినహాయింపు లేదని అందరు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పింక్ కలర్ బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహిస్తారని, బ్యాలెట్ పేపర్ పై ప్రాధాన్యత ప్రకారం ఎలక్షన్ కమిషన్ వారు ఇచ్చే వయలేట్ స్కెచ్ పెన్ తో మాత్రమే పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3. అనే నెంబర్లు సీరియల్ ప్రకారం వేయాలని,మధ్యలో అసంపూర్తిగా నెంబర్లు వేస్తె ఓటు చెల్లదు అని అన్నారు.పిబ్రవరి 26 నాడు ఉదయం 7 గంటల కే సిబ్బంది అందరు బ్యాలెట్ పంపిణి కేంద్రాలకి చేరుకోవాలని, అక్కడ తమకి కేటాయించిన పోలింగ్ కేంద్రం కు సంబంధించి ఓటర్ల జాబితా,అన్ని ఫారం లు, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్స్ లు, ఎలక్షన్ సామాగ్రి, ఇండెలీబుల్ ఇంక్ బాటిల్ లాంటివి అన్ని ఉన్నాయో లేవో జాగ్రత్తగా పరిశీలించి నిర్దారణ చేసుకోవాలని లేకపోతె అధికారులకు తెలియపర్చాలని అన్నారు. సిబ్బంది ఎలక్షన్ సామాగ్రి తీసుకొని ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన బస్సు ద్వారా నే ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి పి ఓ, ఏ పి, ఓ, ఇద్దరు ఓ పి ఓ లు అనే నలుగురు సిబ్బందిని కేటాయిస్తారని ఎ పి ఓ మార్క్డ్ కాఫీ కి ఇంచార్జి గా ఉంటూ పురుషులకి రెడ్ పెన్ తో అండరు లైన్ గీయాలనీ, స్త్రీ ఓటర్లకి అండరు లైన్ తో పాటు సీరియల్ నంబర్ టిక్ కొట్టాలని, 3ర్డ్ జెండర్ లకి అండరు లైన్ తో పాటు స్టార్ మార్క్ పెట్టాలని తెలిపారు.ఫస్ట్ ఓ పి ఓ ఎలక్షన్ కమిషన్ ఇండెలీబుల్ ఇంక్ తో ఎడమ చేతి చూపుడు వేలుపై చర్మం నుండి గోరు వరకు గీత గీయాలనీ అలాగే బ్లెయిండ్ ఓటర్లు వస్తే వారితో పాటు కంపనీయన్ ని అనుమతించి బ్లెయిండ్ వారికి ఎడమ చేతి చూపుడు వేలుకి , కంపనియన్ కి కుడి చేతి ఎడమ వేలుకు ఇండెలీబుల్ ఇంక్ తో గుర్తు పెట్టాలని అన్నారు పోలింగ్ కేంద్రం లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాతో కూడిన ఫారం 7 బిని అతికించాలని ఉదయం 7:30 గంటలకు పోలింగ్ ఏజెంట్ లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించి వారి సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ఖాళీగా ఉందని చూపించి ఏజెంట్స్ సంతకాలు తీసుకొని బ్యాలెట్ బాక్స్ సీల్ చేసి 8 గంటలకి పోలింగ్ మొదలు పెట్టాలని సూచించారు.ప్రతి 2 గంటలకి ఒక్కసారి పోలైనా ఓట్లు సంఖ్యను పి ఓ డైరీ లో నమోదు చేసుకుంటూ ప్రిసైడింగ్ అధికారి పై అధికారులకి తెలియజేయాలనీ సాయంత్రం 4 గంటలకి ఓటు వేయటానికి పోలింగ్ కేంద్ర ఆవరణలో ఓటర్లు క్యూ లో నిల్చొని ఉంటే వారికి చివరి నుండి మొదటి వ్యక్తికి సీరియల్ ప్రకారం నెంబర్లు ఇవ్వాలని తెలిపారు.తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు మధ్యాహ్న సమయానికే వంద శాతం పోల్ అయినా కానీ సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ కేంద్రాలు ముసివేయకూడదని సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఎజెంట్స్ సమక్షంలోనే బ్యాలెట్ బాక్స్ లు సీల్ చేసి ఎజెంట్స్ కి ఫారం 16 ఇచ్చి ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ రిసీవింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు.ఫారం 14 ద్వారా ఛాలెంజ్ ఓటు నమోదు చేయాలని, ఫారం 15 ద్వారా టెండర్ ఓటు నమోదు చేయాలని, విజిటర్స్ ఎవరైనా వస్తే వారితో సంతకం తీసుకోవాలని, అధికారులు ఖచ్చితంగా ఐ డి కార్డులు ధరించాలని,పోలింగ్ కేంద్రం లోకి మొబైల్, ఆయుధాలు అనుమతి లేదని కంపార్ట్మెంట్ ని వీడియో తీయకూడదని తెలిపారు.తదుపరి పి పి టి ద్వారా ఎలక్షన్ ట్రైనర్స్ ఎన్నికల నిర్వహణ గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమం లో ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, డి టి వేణు, ఎలక్షన్ ట్రైనర్స్ రమేష్, వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మోతె.. ఫిబ్రవరి 8 ప్రభాతవార్త..



.గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్య అధికారి రాజేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రాముని తండాలో ఇటీవల అనారోగ్యం తో మరణించిన హలవత్ రాజేందర్ కుటుంబ సభ్యుల ఆరోగ్యపరిస్థితి బాగా లేకపోవడంతో వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రజలు ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు వహించాలని సూచించారు . ఈ కార్యక్రమం లో మూడ్ నగేష్, హలవత్ హేమ్లా,హలవత్ చందా, హలవత్ లింగ, మూడ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవిజయగణపతి 29వ వార్షిక ఉత్సవములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండలంలోని ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో శనివారం 29వ వార్షిక ఉత్సవములు అత్యంత వైభవంగా జరిగాయి. గోపూజ,శ్రీగణపతి ఆరాధన, పుణ్యాహవచనం, దీక్షాదారణ, అంకురారోపణ, మంటపారాధన, కలశ ఆవాహన, అగ్నిప్రతిష్ట, శ్రీలక్ష్మిగణపతి ప్రధాన హోమములు, పూర్ణాహుతి,అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. గోపాల్‌రెడ్డి అరుణ దంపతులు పీటలపై ఆశీనులై కార్యక్రమాలు జరిపించారు. ఈ కార్యక్రమాల్లో జనరల్ మేనేజర్ సీతారాంరెడ్డి దంపతులు, హెచ్‌ఆర్ డిజిఎం చెరుకువాడ వెంకటేశ్వరరావు దంపతులు, సెక్యూరిటీ డీజీఎం, ఆలయ సెక్రటరీ వెంకటేశ్వర్లు దంపతులు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,గూడూరు హరిచందన్, జోష్యుల శ్రీరామచంద్రమూర్తితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## బిజెపి విజయోత్సవ సంబరాలు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని బిజెపి కార్యాలయంలో శనివారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పాల్గొని నాయకులకు స్వీట్లు పంచి ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది.. అనంతరం నాయకులు కార్యకర్తలు స్వీట్లు తినిపించుకుంటూ బాణాసంచా కాల్చి నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని కీర్తిస్తూ నినాదాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అవినీతికి వ్యతిరేకంగా ఏర్పాటైన ఆమ్‌ఆద్మీ పార్టీని అవినీతికి పాల్పడినందుకే ఓడించారు.స్వయంగా ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ ను ఓడించారంటే ప్రజలు అవినీతిని సహించరు అనే విషయం మరోసారి స్పష్టమవుతుంది..రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి ,సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవుతాయని ప్రజలు విశ్వసిస్తున్నారు. రాపర్తి వెంకన్న, పేర్వాల లక్ష్మణరావు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు నెమ్మది నరేష్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గుండాగాని జానీ గౌడ్, జిల్లా నాయకులు కోడి లింగయ్య, బండపల్లి శ్రీనివాస్, నూకల శైలేందర్, వాంకుడోత్ శ్రీనివాస్, పిడమర్తి నాగేశ్వరి, పెంద్ర కృష్ణ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మై హోంలో 250 నూతన భారీ ట్రక్కులు ప్రారంభం

మేళ్లచెరువు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో శనివారం రాష్ట్రమంతటా సిమెంట్ వినియోగదారులకు సకాలంలో సత్వర సేవలు అందించేందుకు 250 నూతన భారీ ట్రక్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ అధికారులు విజయవర్ధన్‌రావు,ఉత్తమ్‌సింగ్,డాక్టర్ నాగేశ్వ రరావు,శ్రీనివాస్‌తోపాటు అన్ని విభాగాల అధికా రులు,ఉద్యోగులు,కార్మికులు,నూతన వాహనములు,డ్రైవర్లు,క్లీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలి

నూతనకల్.. ఫిబ్రవరి 8 ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ నీటిని అధికంగా విడుదల చేసి చివరి ఆయకట్ట వరకు నిరంధించి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు అన్నారు. శనివారం మండల కేంద్రం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేల కొద్ది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండిద్దామంటే కాలువ నీరు రాక భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోయి రైతులు అప్పుల కుప్పలో కురుకు పోయార అన్నారు. ఎస్సారెస్పీ కాలువ నీరు ద్వారా వేలాది ఎకరాల భూములు వరినట్లు వేశారని వరి నాట్లు పూర్తయిన నాటి నుండి ప్రభుత్వం నిబంధన ప్రకారం వారం విడిచి వారం పో0టెలు పెట్టిన కూడా నీరు రావడం లేదు దీనితో పంట పొలాలు ఎండి పశువులు, గోర్లు మేపుతున్న పరిస్థితి రైతుకు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను, అప్పుల కోరల్లో పడుతున్న రైతాంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . లేని క్రమంలో ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వం పైన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బోలగాని రమేష్, బాణాల వెంకటరెడ్డి, ఉప్పల సైదులు,పంతం శీను, బోలగాని ఉప్పలయ్య, కూసు పరమేష్, తదితరులు పాల్గొన్నారు...

## పూర్వ విద్యార్థుల... అపూర్వ సమ్మేళనం

మోతె.. ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



..మండలం లోని నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 19992000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం రాఘవపురం ఎక్స్ రోడ్ లోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు . 25 సంవత్సరాల తర్వాత అందరూ ఒక వేదికపై వచ్చి ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మట్టిపల్లి సైదులు, గంగరాజు, కోలా కృష్ణ కారంగుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## భాజపా శ్రేణుల సంబరాలు

. మోతె.. ఫిబ్రవరి 8 ప్రభాత వార్త

..దిల్లీ ఎన్నికల్లో భాజపా మెజార్టీ స్థానాలు సాధించుకున్న నేపథ్యంలో మండల బిజెపి శ్రేణులు శనివారం మండల కేంద్రంలో టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు బుక్య శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశ రాజధాని ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పై మరోసారి విశ్వాసాన్ని వ్యక్తం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ,కార్యకర్తలు తదితరులు ,పాల్గొన్నారు



## ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పొందిన ఫిజికల్ డైరెక్టర్ భావన

*చౌటుప్పల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న భావనకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. దేవరకొండ మండలం పడమటిపల్లి తండాకు చెందిన అన్నలూరి భావన అలియాస్ పాత్లావత్ బుజ్జి, ఉన్నత పాఠశాలలలో బాలికల శిక్షణ, ఆటల్లో మెరుగు పర్చుడం అన్న అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. పాలమూరు విశ్వ విద్యాలయం మాజీ వైస్ ఛాన్సులర్, సీనియర్ ప్రొఫెసర్ డా॥ఎల్‌బి. లక్ష్మీకాంత్ రాథోడ్ మార్గదర్శకత్వంలో పిహెచ్‌డి పూర్తి చేసింది. చిన్నతనం నుంచి ఉత్తమ క్రమశిక్షణతో విద్యను అభ్యసించడమే కాకుండా గతంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు సైతం స్వీకరించారు. క్రీడల



విభాగంలో నైపుణ్యతను చాటుకుంటూ ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న భావనకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.




## ఘనంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం జన్మదిన వేడుకలు

*వలిగొండ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:*



భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం స్థానిక ప్రధాన కూడలిలో మండల, పట్టణ, యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి గత 20 సంవత్సరాల నుండి ఏ పదవి లేకుండా భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, ఇప్పుడు ఎమ్మెల్యేగా పేదల పక్షపాతిగా, వ్యవసాయ రంగ అభివృద్ధికి, చేనేత రంగ అభివృద్ధికి, మూసి ప్రక్షాళన కోసం, నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్నారని కొనియాడారు

## స్థానికంలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలి : పెద్దగోని

*చౌటుప్పల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పెద్దగోని రమేష్‌గౌడ్, పోలోజు అనిల్‌కుమార్‌లు అన్నారు. ఎల్లగిరి గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం పాటుపడే ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో సముచిత గుర్తింపు లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యరమకంలో గ్రామశాఖ అధ్యక్షులు



సుర్కంటి నాగరాజురెడ్డి, గోపి సుధాకర్, బాలగోని శివశంకర్, గుడ్డేటి మల్లేశం, రిక్కల ప్రవీణ్‌రెడ్డి, పోలెపల్లి కృష్ణ, రిక్కల మహేందర్‌రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.

## తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న తీరును నిరసిస్తూ శనివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో తరాల నుంచి అన్ని వర్గాలతో సంబంధాలు కలిగిన రెడ్డి వర్గాలను తీన్మార్ మల్లన్న దూషించడం దారుణమన్నారు. గ్రామాఒల్ల వరుసలతో పెట్టి పిలుచుకునే సాంప్రదాయం రెడ్డిలకు ఉందన్నారు. కేవలం రాజకీయ లబ్ది కోసమే తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. భే షరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. తీన్మార్ మల్లన్నపై తక్షణం పోలీసులు కేసు నమోదు చేసి కఠినంగా శిక్షంచాలన్నారు. రాజకీయ బద్దంగా పదవిలో కొనసాగుతున్న వ్యక్తి కులాలను కించ పరిచేలా వ్యవహారించవచడం సరికాదని, ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దిటి బుచ్చిరెడ్డి, చింతల దామోదర్‌రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, కందాల జంగారెడ్డి, చింతల సుధాకర్‌రెడ్డి, ఏనుగు మాధవరెడ్డి, మునగాల శివాజీరెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, యానాల రాజశేఖర్‌రెడ్డి, పిసాటి రవికాంత్‌రెడ్డి, బోరెం వెంకట్‌రెడ్డి, సుర్కంటి శంకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బొమ్మిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మునగాల మహిపాల్‌రెడ్డి, బొక్క విక్రమ్‌రెడ్డి, సింగిరెడ్డి ప్రదీప్‌రెడ్డి, దుబ్బాక ఆకాష్‌రెడ్డి, ఆర్జాల అంజిరెడ్డి, సుర్కంటి భగవంతురెడ్డి, కొంతం బుచ్చిరెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, పల్లె భాస్కర్‌రెడ్డి, సాయిరెడ్డి బుచ్చిరెడ్డి, కందగట్ల పద్మారెడ్డి, సుర్కంటి శ్రీధర్‌రెడ్డి, గుర్రం మోహన్‌రెడ్డి, నారెడ్డి రాజిరెడ్డి, బీమిడి బాల్‌రెడ్డి, కొతం సీతరాంరెడ్డి, పెద్దిటి చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, రమణారెడ్డి, గూడూరు నవీన్‌రెడ్డి, ఎడ్ల నవీన్‌రెడ్డి, చిమ్మల కృష్ణారెడ్డి, కొసనం రాకేష్‌రెడ్డి తదితరులున్నారు.

## స్వపరిపాలన దినోత్సవ నిర్వహణతో విద్యార్థుల్లో సృజనాత్మకత మెరుగుపడుతుంది

*వలిగొండ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

: స్వపరిపాలన దినోత్సవ నిర్వహణతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగు పడుతుందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వర్కటపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా అవతారమెత్తి విధులు విధులు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు బాలయ్య, ఉపాధ్యాయులు హనీఫ్ హమ్మద్, జనార్దన్ రెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విజయం పట్ల హర్షం బానసంచా కాల్చి సంబరాల

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

:దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ అవినీతి రహిత పాలన అందిస్తామని గద్దెనెక్కిన ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని ఆమ్ ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ సర్కారుకు ఢిల్లీ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలన పట్ల ప్రజలు చిత్తశుద్ధిని నిరూపించారని, దేశ ప్రజలకు ఉచితాలు ఇవ్వకుండా ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నారని మూడవసారి ప్రధానమంత్రిగా కొనసాగుతూ ఒక్క అవినీతి మచ్చ కూడా లేని వ్యక్తి మోడీ అని అలాంటి వ్యక్తిని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగ్ రావు, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, జిల్లా ఉపాధ్యక్షులు, శ్యాంసుందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, సీనియర్ నాయకులు సుర్వి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వైజయంతి, కోళ్ల బిక్షపతి, ఓబీసీ మోర్చ,జిల్లా అధ్యక్షులు డి ఎల్ఎన్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, మండల అధ్యక్షులు చీరిక సురేష్ రెడ్డి, చిట్టిపోలు శ్రీధర్, రాళ్లబండి కృష్ణచారి, రత్నపురం శ్రీశైలం, నాగేల్లి శ్రీనివాస్, నువ్వుల నరసింహ, మంగు నరసింహారావు, కొల్లోజు సతీష్, ఎంగిలి లక్ష్మణ్, కిషన్ జి, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, ఎదగాని సంతోష్, రాజు చారి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలోని జగ్జివన్ రామ్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ద్వారా 81 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా రక్తదానం శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చల్లగురుగుల రఘుబాబు సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ ఆఫీస్ చిస్థి, బర్రె జహంగీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఏడు మేకల మహేష్, స్వరూపంగా చందు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గ్రూప్ కి స్పందించి ఆర్థిక సహాయం అందజేత:

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కొంగరి మల్లయ్య(62) కురుమ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఆయన జీవనోపాధి కోసం గత 30 సవత్సరాల క్రితం ఖమ్మం వెళ్లి హమాలి కూలి చేస్తూ భార్య ఇద్దరు ఆడ పిల్లలను పోషించుకుంటూ జీవనం సాగిస్తుండగా కిడ్నీల సమస్యతో ఇటీవల మృతి చెందిన విషయం పై ఆత్మకూరు గ్రూప్ లో సహాయం కోసం పెట్టిన మెసెజ్ కు స్పందించిన వాట్సాప్ సభ్యుల సహకారంతో వచ్చిన నగదు రూ.38,851 రూపాయలను బాధిత కుటుంబానికి శనివారం ఆర్థిక సహాయాన్ని అందచేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు, గ్రామ యువత,పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు కరాటేలో శిక్షణ

*తిరుమలగిరి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త.*

సమాజంలో జరుగుతున్న అగత్యాలు వేధింపుల నుంచి బాలికలు తమను తాము రక్షించుకోవడంతో పాటు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండేలా ప్రభుత్వాం ప్రణాళిక బద్దంగా . ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థినులకు కరాటిలో కక్షణ ఇప్పిస్తోంది. తిరుమలగిరి మండలంలోని అనంతరం మోడల్ స్కూల్లో వారంలో రెండు రోజులు రెండు గంటల చొప్పున విద్యార్థిను లతో కరాటే సాధన చేయిస్తున్నారు. దీంతో విద్యార్థు లు శారీరక మానసిక ఆత్మస్థైర్యాన్ని పొందురు న్నారు. ప్రస్తుత సమాజంలో తమ పిల్లలను చదువులకోసం తల్లిదండ్రులు బయటికి పంపించాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నారుమోడల్ స్కూల్ పాఠశాలలో కరాటే సాధన చేస్తున్న విద్యార్థినులు కరాటే తో పాటు చదువు పై దృష్టి పెడుతున్నారు కరాట నేర్చుకోవడం వలన వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకు కునే కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. మూడు నెలల శిక్షణతో. విద్యకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు ప్రతి ఉన్నత పాఠశాల విద్యార్థినులకు అబ్బాయిలతో దీటుగా కరాటేలో ఆత్మరక్షణ



ఎదురుదాడిలో శిక్షణ ఇస్తున్నా రు. ఇందుకోసం ప్రభుత్వం శిక్షణను ఇచ్చి మాస్టర్ రాము ను నియమించడంతో ప్రత్యేక శిక్షకుల సమక్షంలో కూటి శిక్షణలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగనుంది. కరాటేతో విద్యార్థినుల్లో తమపై తమకు నమ్మకు ఆత్మస్థైర్యం పెరగడం చూసి వారి తల్లితండ్రులు విద్యాసం త్సరం మొత్తం నిత్యం కరాటలో శిక్షణ ఇస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో కరాట మరియు క్రీడలు వీటన్నిటితోపాటు విద్యను కూడా నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ప్రిన్సిపాల్ సంజు కుమార్ తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు ప్రత్యేక శిక్షణ రాము మాస్టర్ తో ఇప్పిస్తున్నామని ఆయన అన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మత్తు పనులు కారణంగా ఈనెల 9 న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు నేరేడుచర్ల ట్రాన్స్ కో ఇన్ చార్జి ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దిర్శించర్ల 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి నేరేడుచర్ల టౌన్ 2 ఫీడర్ క్రింద మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు పనులు చేపడుతున్నందున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రామాపురం కమలానగర్ పాత నేరేడుచర్ల ప్రాంతాల లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు వినియోగదారు సహకరించాలని కోరారు

## భక్తి శ్రద్ధలతో భీష్మఏకాదశి

*హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి, ప్రభాతవార్త:*



మండలంలోని గోపాలపురం గ్రామంలో ని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో భీష్మఏకాదశి సంధర్భంగా శనివారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పాల్గొని పూ జలు చేశారు . అర్చకులు అళహరి నర్సింహాచార్యులు స్వామివారిని ఆరాధిస్తూ నిత్యపూజలు ఘనంగా జరిపారు . ప్రాతఃకాల పూజ, అర్చనల అనంతరం స్వామివారిని సింధూరంతో అలంకరించి మాన్యుసూక్త అభిషేకం, నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన, అనంతరం స్వామివారికి ఇష్టమైన వడపప్పు. బెల్లం, అరటి పండ్లను నైవేధ్యంగా సమర్పించారు. భక్తులకు గోత్రనామాలతో అర్చనలు విశేషంగా జరిపించారు . ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం, భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు . కార్యక్రమంలో ఈవో టీ.వి చలపతి, మూడుంబై అన్వేష కుమారాచార్యులు , భక్తులు గురునాథం ,కామిశెట్టి సీతారావమ్మ, సందీప్ రెడ్డి నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## ఇసుక లేక నిలిచిపోతున్న నిర్మాణపు పనులు

*గరిడేపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :*

మండలంలో ఇసుక లభ్యత లేక నిర్మాణపు పనులు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయని భవన కార్మికుల సంఘం గరిడేపల్లి పట్టణ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో సి ఐ టి యు కార్యాలయంలో శనివారం భవన నిర్మాణ కార్మికుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఇసుక దొరకపోవడంతో ఎక్కడికక్కడ నిర్మాణ పనులు నిలిచిపోయాయని దీంతో భవన నిర్మాణ కార్మికులకు పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాలు మారిన రాజులు మారిన కార్మికుల స్థితిగతులు మారటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న కొద్దిపాటి పనులకు ఇసుక లేకపోవడంతో ఆ పనులు కూడా జరగటం లేదని దీంతో



గత కొద్ది రోజులుగా పనులు లేక భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. పరిస్థితిని అర్థం చేసుకొని భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించి ఆదుకోవాల్సిందిగా ఆయన కోరారు. సమావేశంలో కార్మికులు ఉపేందర్, నరహరి, వెంకన్న, నాగరాజు, వెంకటేశ్వర్లు, గోపి, సైదా హుస్సేన్, రాజు పాల్గొన్నారు.

## గరిడేపల్లి లో బిజెపి సంబరాలు

*గరిడేపల్లి,జనవరి 8, ప్రభాతవార్త :*



దేశ సంక్షేమం,ప్రజాహితమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్ల గౌడ్ అన్నారు.శనివారం నరేంద్ర మోడీ సారధ్యంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఢిల్లీలో సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులతో కలిసి విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని ఢిల్లీ ప్రజలు అక్కున చేర్చుకొని పట్టం కట్టారు అన్నారు.రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీదే అధికారం అన్నారు.కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు పోలిశెట్టి అంజయ్య,రామినేని కృష్ణయ్య,నాయకులు చిత్తలూరు సోమయ్య,ఎడవెల్లి బాటసారి,బొమ్మ బాలకృష్ణ,అనంత గురవయ్య,నర్సింగ్ నాగ సైదులు,తాళ్ల నరేష్,మోదాల గంగాధర్,గంద్ర వెంకటరెడ్డి,బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బీజేపీ గెలుపు శ్రేణుల సంబరాలు

*హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి, ప్రభాతవార్త:*

శనివారం వెలువడ్డ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘన విజయం సాధించటంతో హుజూర్ నగర్ మండలంలోని గ్రామాల్లో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. టపాసులు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు . అమరవరం లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని నారపరెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనమే ఢిల్లీ ఎన్నికల ఫలితాలు అని చెప్పారు . ౦. కేంద్రంలోని నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ అన్ని రాష్ట్రాల్లో బలోపేతమవుతుందన్నారు. త్వరలో తెలంగాణలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ సీట్లు కైవసం చేసుకుంటుదని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమము లో బత్తుల సైదులు, సింగతల రామాంజిరెడ్డి, నాగిరెడ్డి వీరారెడ్డి ,హరీష్ , నరసింహారావు, విజయ్, శ్రీకాంత్ ,సుధీర్ తదితరులు పాల్గొన్నారు .

## 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



అత్యవసర, ఆపత్కాలంలో రోగులకు ప్రాథమిక, గంటలోపు సేవలందించే 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిలీని మధు అన్నారు. శని వారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు 108 సేవలు, వినియోగంపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యారోగ్య శాఖ తరపున మండలానికి కేటాయించిన 108 వాహనాన్ని గ్రామాల్లోని రోగుల అత్యవసర సేవలకు వినియోగించుకోవాలన్నారు. వాహనంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం అవసరమైన పరికరాలు తదితరములు అందుబాటులో ఉన్నందున రోగి ప్రాణాపాయం నుండి బయటపడే ప్రాథమిక చికిత్స అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సత్య నారాయణ, బాల, వెంకటయ్య, లింగయ్య, రెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

మున్సిపల్ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గ్యార సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మోటే రజిత రాజు, భోగ భానుమతి విష్ణు, టౌన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగూరి పాండు, కుక్క కుమార్ , ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు కుక్క బాల నరసింహ,యూత్ కాంగ్రెస్ నాయకులు సిత సుధాకర్, జీనుకల జయసూర్య, చేరాల సుధీర్, గంగాదేవి మహేష్, పెంట నవీన్, ఎన్ యు యు ఐ టౌన్ అద్యక్షులు కుక్క అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి మండలం సెట్టిపాలెం అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

*వేములపల్లి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:*



ఈ కార్యక్రమంలో పెంటమల క్రాంతికి ,అన్నప్రాసన నిర్వహించడం జరిగింది. మరియు ఇటిక్యాల 1 అంగన్వాడి కేంద్రంలో బంటు చైత్ర, నక్క వేదాంత లకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సూపర్వైజర్ పరిమి రజిని మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు కేవలం ఇవ్వాలి ఆరు నెలలు నిండిన తర్వాత అన్నప్రాసన చేసి అనుబంధ ఆహారం తినిపించాలి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలి అని తల్లులకు తెలియజేయడం జరిగింది. మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను ప్రీస్కూల్ కి పంపించాలని పిల్లలకు ఆటపాటల ద్వారా అక్షరాలు పాటలు కథల్లు్మ్ల పుస్తకాలు నేర్పిస్తారని తల్లులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల 1 ్ల పిల్లలకు గ్రామంలోని విజయ్ గారు పలకలు డొనేట్ చేసినారు. పాల్గొన్నవారు సూపర్వైజర్ పరిమి రజని అంగన్వాడీ టీచర్స్ విమల, పద్మ యాదమ్మ ,ఎన్ఎం కవిత ,ఆశా వర్కర్ కౌసల్య ,అంగన్వాడీ ఆయాలు జయమ్మ జానకమ్మ, పార్వతమ్మ, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బీజేపీ గెలుపు చారిత్రాత్మకం

*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఫిబ్రవరి 1*

:ఢిల్లీలో బీజేపీ గెలుపు చారిత్రాత్మకం అని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పత్తిపాటి విజయ్ అన్నారు.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తీరిశి గ్రాండ్ విక్టరీ సాధించిన క్రమంలో శనివారం మండలంలోని దొండపాడు గ్రామంలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో తీరిశి ప్రభంజనం మొదలైందని , మొత్తం 70 స్థానాలకు గాను 47 స్థానాలు గెలుచి తీరిశి చరిత్ర సృష్టించిందన్నారు.. తీరిశి పాలనపై ఈ దేశ ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందనడానికి ఢిల్లీ గెలుపు నిదర్శనం అన్నారు. డీల్లీలో ప్రజలంతా బీజేపీకి అండగా నిలిచినందుకు ధన్యవాదములు తెలిపారు..హస్తినలో అవినీతి ఖతమైందని , అభివృద్ధికి భీజం పడిందన్నారు.. రాబోయే రోజుల్లో ఢిల్లీ గెలుపు ప్రభావంఖచ్చితంగా తెలంగాణ పై కూడా ఉంటుందన్నారు..ఈ కార్యక్రమంలో సాల గోపి, తమ్మిశెట్టి ప్రదీప్, తమ్మిశెట్టి సాగర్, బండారు సాయి, నాగరాజు, రాజా, నాగార్జున, అఖిల్ తదితరులు పాల్గొన్నారు...



# .ప్రతి ఎకరాకు సాగు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



ప్రస్తుత వేసవి పరిస్థితుల దృష్ట్యా మారుతున్న వాతావరణంతో వరి పంట నీరు ఎక్కువ తీసుకునే సమయం, ఈ మేజర్‌కు మైనర్ కాలువలుఅధికంగా ఉన్నందున వజీరాబాద్ మేజర్‌కు వారబందీ అమలు నిలిపివేసేలా చూడాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)అన్నారు. వారబంది అమలుతో వజీరాబాద్ మేజర్ పరిధిలోని రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని శనివారం అధికారులతో కలిసి మేజర్‌ను పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మేజర్ పరిధిలో ఉన్న ప్రతి ఎకరాకు సాగు నీరందించడమే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని, కాలువల్లో పేరకపోయిన చెత్తాను పూర్తిగా తొలగించాలని, కాలువ కట్టల పటిష్టతతో పాటుఅనధికారిక గండ్లు పెట్టకుండా ఎన్ఎస్‌పి అధికారులు సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని,అవసరమైతే సంబంధిత మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రైతులు ఎమ్మెల్యేకు అనందంతో కృతజ్ఞతలు తెలిపారు.అయన వెంట నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, అవుల దేవేందర్‌రెడ్డి, భాణావత్ శంకర్‌నాయక్, దండా ప్రభాకర్‌రెడ్డిలున్నారు.

# బ్రహ్మోత్సవాలకు సమస్త దేవతలను ఆహ్వానించిన శుభవేళ

**-పాతగుట్టలో వైభవోపేతంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు**

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లాలోని పాతగుట్టలో గల శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ తరుణంలో శనివారం అర్చకస్వాములు బ్రహ్మోత్సవాలకు సమస్త దేవదతలను ఆహ్వానించే క్రతువు అయిన ధ్వజారోహణ వేడుకను వైభవోపేతంగా నిర్వహించారు. ముందుగా దేవస్థాన అర్చకబృందం ఉదయం శ్రీస్వామి వారి నిత్యారాధనల అనంతరం ఉదయం



10 గంటలకు ధ్వజారోహణం, అగ్నిప్రతిష్ట, మూలమంత్ర హవనము, వేదపారాయణములను ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చకబృందం, పారాయనీకులు పాంచరాత్ర ాగమాన ుసారంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం నిత్యారాధనల అనంతరం వేద పారాయణీకులచే వేద పారాయణం, మూలమంత్ర అనుస్టానములు గావించారు. సాయంత్రం 6 గంటలకు భేరీ పూజ, దేవతాహ్వానములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యని ర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.

# గోరీలు కూల్చి కబ్జా చేసిన వారిని శిక్షించాలి

**బట్టుపల్లి అనురాధ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు**

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:*



పట్టణములోని తాత నగర్ లోగల స్మశాన వాటికలో జెసిబితో గోరీలను తొలగించి చదును చేసి కబ్జా చేస్తున్నారని వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వీకుల నుంచి గోరీలను సంక్రమించిన భూమిని కొందరు కబ్జా చేశారంటూ అక్కడున్న భూమిని పరిశీలించారు. రెవెన్యూ అధికారులు సమస్యపై స్పందించి భూమిని సర్వే చేసి ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు . తక్షణమే ఆ పనులను ఆపేసి అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్ ,సిపిఎం నాయకులు ఈర్ల రాహుల్, రియాజ్, సాజిత్, భవాని శంకర్ ,సతీష్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*గుండాల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



జర్నలిస్ట్ మల్లారెడ్డి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు మల్లారెడ్డి తండ్రి అనారోగ్యానికి గురై చనిపోవడంతో ఆమె మండలంలోని మాసాన్ పల్లి గ్రామంలో పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మల్లారెడ్డి కుటుంబాన్ని ఆమె పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యండి ఖలీల్, మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణ రెడ్డి, నాయకులు మద్దుల బాల్ రెడ్డి ,కోలుకొండ రాములు, బబ్బురి సుధాకర్, దర్గ మల్లేశం, అట్ల రంజిత్ రెడ్డి ,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# బిజెపి విజయోత్సవ సంబరాలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



మున్సిపల్ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేష్,మండల అధ్యక్షుడు గుండ్ల రాజు, ఆధ్వర్యంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆశయాలు, ఆయన చేసే పనులను, ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీని గెలిపించారని, అదేవిధంగా ప్రధానమంత్రి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఇచిన్న మాటను నెరవేరుస్తూ వస్తున్నారని, ఢిల్లీ ప్రజలు సనాతన ధర్మానికి ఓట్లు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చోక్కారెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు తండా రమేష్, ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి పల్లెకాడి బసవయ్య, పోచంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్, ఏలే శ్రీను,సీనియర్ నాయకులు సిహెచ్ బిక్షపతి, సీత లక్ష్మయ్య, ఎర్ర లక్ష్మణ్, రూరల్ కార్యదర్శి గంగాదేవి విజయ్ ముదిరాజ్, ఇడమోని అంజి యాదవ్ టౌన్ బీజేవైఎం అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, సిద్ధు, మనీష్, బంగారంరాజు చంద్రహాసన్, రవీందర్ రెడ్డి, చెరుకు రాము తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో నవాబుపేట రిజర్వాయర్ నింపాలి

*గుండాల,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



:పెండింగులో ఉన్న కాలువల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసిచెరువులు, కుంటలనునీటితో నింపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపియం గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో సాగునీటి సాధనకై రాస్తారోకో నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నవాబుపేట రిజర్వాయర్ నుండి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే సాగునీరు విడుదల చేసి ఐదు నెలలు దాటినా మండలంలో కనీసం ఐదు చెరువులు నింపలేక పోయారని విమర్శించారు. ఉష్ణోగ్రతలు పెరిగి,భూగర్భ జలాలు అడుగంటి పోయి మరోపక్క కరెంటు కోతలతో పంటలు ఎండిపోయి రైతులు భాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.దేవాదుల కాల్వల మరమ్మత్తు పనుల కోసం రూ.650 కోట్ల నిధులు కేటాయించామంటున్న ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ,కాలువల నిర్మాణం,తూములకు షట్టర ్లు,కంపచెట్ల తొలగింపు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.దశాబ్దాలు గడుస్తున్నా పాలకుల నిర్లక్ష్యానికి తోడు అధికారుల అలసత్వం వల్ల గుండాల మండలం అత్యంత వెనుకబాటు గురవుతుందన్నారు.గుండాల మండలంలోని 20 గ్రామాలు 83 చెరువుల ద్వారా 32 వేల ఎకరాలు సాగు విస్తీర్ణం కలిగిన మండలాన్ని వెనుకబాటుకు గురి చేస్తున్నారని విమర్శించారు.ప్రధాన కాలులు కంపచెట్లు,పూడికతో నిండిపోయాయని అన్నారు.ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం మండల రైతాంగానికి శాపంగా మారిందని ఆం ోపించారు.నీటిపారుదల నిర్వహణ పర్యవేక్షణకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మండలానికి రావలసిన గోదావరి జలాల వాటా జలదోపిడికి గురికాకుండా చెరువులు నింపే వరకు రాజకీయాలకతీతంగా రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు,మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ,పెద్ద పడిశాల మాజీ ఉపసర్పంచ్ పోతరబోయిన అంజయ్య,మండల కమిటీ సభ్యులు బత్తిని బిక్షం,యండి ఖలీల్,కొలిచెలిమ అబ్బయ్య,మల్లెబోయిన బాలయ్య,తూనం సైద ులు,లింగయ్య,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు